


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 18 ఫిబ్రవరి 2022 సంపుటి: 03 సంచిక: 165 పేజీలు: 4 వెల: రూ 3-00


## సీఎం జగన్ గొప్ప ఆశయం ఉన్న నాయకుడు : నితిన్ గడ్కరీ



విజయవాడ: నగరంలోని బెంజ్? సర్కిల్ ఫ్లై ఓవర్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. డైనమిక్ సీఎం జగన్ నేతృత్వంలో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ముఖ?యమంత్రిపై ప్రశంసలు కురిపించారు. ప్రజలకు మంచి చేయాలన్న గట్టి ఆశయం ఉన్న నాయకుడు ఉంటే ఏదైనా సాధించగలరని సీఎం జగన్‌ను ఉద్దేశించి అన్నారు. ఏపీ చరిత్రలో ఇది సువర్ణాధ్యాయంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఏపీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఏపీ సీఎం జగన్ కోరిన ఈస్ట్రన్ రింగు రోడ్డుకు ఇప్పుడే ఆమోదం తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. అలాగే.. 20 ఆర్‌ఓబీలకు బదులుగా 30 ఆర్‌ఓబీలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. విశాఖతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఏపీలో రూ. 3 కోట్ల విలువైన రోడ్లను నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను కేంద్రం నిర్మిస్తోందని వెల్లడించారు. భారత ఆర్థికాభివృద్ధిలో ఏపీ పాత్ర కీలకంగా ఉంటుందని భావిస్తున్నట్టు గడ్కరీ తెలిపారు. రహదారుల నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. రహదారుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని వాజ్‌పేయి అన్నారని గుర్తు చేశారు. వాజ్‌పేయి హయంలోనే స?వర్ణ చతుర్భుజి నిర్మాణం ప్రారంభమైనట్టు తెలిపారు. 2024 వరకు రాయపూర్-విశాఖ గ్రీన్‌ఫీల్డ్ హైవేను పూర్తి చేస్తామని ఆయన హామీనిచ్చారు. 2025 నాటికి రూ. 15వేల కోట?లతో నాగ్‌పూర్-విజయవాడ హైవే పూర్తి చేయనున్నట్టు చెప్పారు. అభివృద్ధిలో ఓడరేవులు, రహదారుల కనెక్టివిటీ ఎంతో కీలకమని అన్నారు. మూడేళ్లలో రూ. 5వేల కోట్లతో చిత్తూరు-తంజావూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, రూ. 6వేల కోట్లతో హైదరాబాద్?-విశాఖ గ్రీన్‌ఫీల్డ్ హైవే, రూ. 17వేల కోట్లతో ఏపీ మీదుగా బెంగళూరు-చెన్నై హైవేల నిర్మాణాలను పూర్తి చేయనున్నట్టు గడ్కరీ తెలిపారు. ఈ హైవే వల్ల కర్ణాటక, ఏపీ, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుందని సూచించారు. కొత్త హైవేలు పూర్తి అయితే స్పీడ్ లిమిట్‌ను సవరించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. రోడ్లు బాగుంటే రవాణా వ్యయం భారీగా తగ్గుతుందన్నారు. చైనాతో పోలిస్తే భారత్‌లో రవాణా వ్యయం చాలా తక్కువగా ఉ ందన్నారు. కేంద్రం నిర్వహిస్తున్న గ్రామ సడక్ యోజన ఇప్పుడు అత్యంత కీలకమన్నారుఏపీలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు కీలకమైనవి. వ్యవసాయ రంగంలో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కితాబిచ్చారు. రైతులు, వ్యవసాయ అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత తాను వ్యక్తిగతంగా ఏపీకి వస్తానని మంత్రి తెలిపారు. తాను జలవనరుల మంత్రి కానప్పటికీ పోలవరం ప్రాజెక్టును చూస్తానని అన్నారు. జలాలు సముద్రంలో కలవకముందే నదులను అనుసంధానించుకుందామని గడ్కరీ సూచించారు. అలాగే.. పరిశ్రమలతోనే ఉపాధి కల్పన సాధ్యమన్నారు. ఇథనాల్ ఉత్పత్తికి ఏపీ కేంద్రం కావాలని నితిన్ గడ్కరీ ఆకాంక్షించారు. దేశం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు ఇది పరిష్కారం అవుతుందని తెలిపారు. త?వరలో డీజిల్ లారీలకు బదులుగా ఎలక్ట?రిక్ లారీలు, డీజిల్ స్థానంలో సిఎన్‌జీ, ఎల్‌పిజి రవాణా వాహనాలు వస్తాయని సూచించారు. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గి.. గ్రీన్ హైడ్రోజన్ వాడకం పెరిగితే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.

## గడ్కరీ అందించిన సహకారంతో వేగంగా పూర్తి చేశాం: జగన్



అమరావతి: 740 కిలోమీటర్ల పొడవున 30 రహదారుల పనులకు కేంద్రమంత్రి, నితిన్ గడ్కరీ, సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మరో 21 రహదారులను పూర్తిచేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 2019 ఆగస్ట్‌లో బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కేంద్రాన్ని కోరామని తెలిపారు. గడ్కరీ అందించిన సహకారంతో వేగంగా పూర్తి చేశామని జగన్ తెలిపారు. బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్‌తో పాటు నిర్మాణం పూర్తయిన పలు జాతీయ రహదారులను ప్రారంభించారు. కొత్తగా నిర్మించే జాతీయ రహదారులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జగన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. గతేడాది డిసెంబరులోనే నితిన్ గడ్కరీ రాష్ట్రానికి వచ్చి పూర్తయిన బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్‌ను ప్రారంభించాల్సి ఉంది. కానీ ఆ పర్యటన రద్దయింది. వాహనదారులకు అసౌకర్యంగా ఉండకూడదన్న ఉద్దేశంతో ఆ ఫ్లైఓవర్‌పై వాహనాలను అనుమతిస్తున్నారు. ఇప్పుడు కేంద్ర మంత్రి సమయం ఇవ్వడంతో ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు.

## మన ప్రతిపక్షాలది, పాకిస్థాన్‌దీ ఒకే ఎజెండా : మోదీ



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరులో 2016లో భారత సైన్యం నిర్వహించిన లక్షిత దాడులకు రుజువులు చూపాలంటున్న ప్రతిపక్ష పార్టీలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం విరుచుకుపడ్డారు. మన ప్రతిపక్షాలది, పాకిస్థాన్‌ది ఒకే విధమైన ఎజెండా అని మండిపడ్డారు. ఉత్తర ప్రదేశ్, బిహార్ సోదరులను పంజాబ్‌కు రానివ్వొద్దని ముఖ్యమంత్రి చరణ్ జిత్ సింగ్ చన్నీ చెప్పడాన్ని కూడా మోదీ ఖండించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌పై కూడా మోదీ విరుచుకుపడ్డారు. "మిమ్మల్ని ఢిల్లీకి రానివ్వనివారు, ఇప్పుడు పంజాబ్‌కు వచ్చి మీ ఓట్లు కోరుతున్నారు" అని ఎద్దేవా చేశారు. అమరులైన సైనికుల త్యాగాలను కాంగ్రెస్ చిన్నచూపు చూస్తోందని, అవమానిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్జికల్ స్ట్రైక్స్ పట్ల యావద్భారతావని కలిసికట్టుగా స్పందించిందని, కేవలం కాంగ్రెస్ మాత్రమే రుజువులు చూపాలంటోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు ప్రభుత్వాన్ని, పంజాబ్ ప్రజలను మాత్రమే కాకుండా మన సైన్యాన్ని కూడా ప్రశ్నిస్తున్నారన్నారు. పుల్వామాలో జరిగిన ఉగ్రవాద దాడిలో అమరులైనవారిని సంస్మరించుకునే సమయంలో కూడా కాంగ్రెస్ ఇదే వైఖరిని ప్రదర్శించిందన్నారు. కాంగ్రెస్ 'పాపాత్మ లీల'ను ప్రదర్శించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ పథకాల వల్ల ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు, చికిత్స అందరికీ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. పంజాబ్‌లో మాఫియా పాలనను కేవలం బీజేపీ మాత్రమే మార్చగలదని చెప్పారు. పీఎం-కిసాన్ పథకం వల్ల రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. నూతన దార్శనికతతో కూడిన ప్రభుత్వం పంజాబ్‌కు అవసరమని చెప్పారు. మొదటిసారి ఓటు వేస్తున్న యువత గొప్ప మార్పు తీసుకురాగలదన్నారు. పంజాబ్ శాసన సభ ఎన్నికల సందర్భంగా మోదీ గురువారం బీజేపీ కూటమి తరపున అభోర్‌లో జరిగిన సభలో మాట్లాడారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రవాద దాడిలో దాదాపు 40 మంది సైనికులు అమరులైన సంగతి తెలిసిందే. 2016 సెప్టెంబరు 18న కశ్మీరులోని ఉరి సైనిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 19 మంది సైనికులు అమరులయ్యారు. అనంతరం సెప్టెంబరు 28-29 తేదీల్లో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరులోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది.

## ఏపీపీఎస్‌సీ ఛైర్మన్‌గా గౌతమ్ సవాంగ్

విజయవాడ, ఫిబ్రవరి 17, (న్యూస్ పల్స్)ఏపీలో రెండు రోజులుగా పరిణామాలు ఆసక్తికరకంగా మారాయి. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న అధికారుల బదిలీలు చర్చనీయాంశమయ్యాయి. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఉన్న ప్రవీణ్ ప్రకాష్, ఆ తర్వాత డీజీపీ గౌతమవ్ సవాంగ్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. గౌతమ్ సవాంగ్‌కు ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించబోతున్నారుఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా గౌతామ్ సవాంగ్ ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా రెండు రోజుల క్రితమే డీజీపీ పదవి నుంచి గౌతమ్ సవాంగ్‌ను తప్పించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనను ఏపీపీఎస్సీ చైర్మన్ గా నియమించింది. పలు కారణాలతో సవాంగ్‌పై బదిలీవేటు వేసిన ప్రభుత్వం? ఆయనకు ఏపీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు కట్టబెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.గౌతామ్ సవాంగ్ 1986 బ్యాచ్‌కు చెందిన సవాంగ్? చిత్తూరు జిల్లా మదనపల్లె ఏఎస్పీగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. చిత్తూరు, వరంగల్ జిల్లాలకు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సవాంగ్?2001 నుంచి 2003 వరకు వరంగల్ రేంజి డీఐజీగానూ పనిచేశారు. 2003 నుంచి 2004 వరకు స్పెషల్ బ్రాంచ్ డీఐజీగా, 2004 ? 2005 వరకు ఒఖూఖ డీఐజీగా బాధ్యతలు నిర్వహించారు. 2005 నుంచి 2008 వరకు సీఆర్‌పీఎఫ్ డీఐజీగా పనిచేసిన సవాంగ్.. 2008 నుంచి 2009 వరకు శాంతిభద్రతల విభాగం ఐజీగా పనిచేశారు. 2016-2018 వరకూ విజయవాడ సీపీగా? 2018 జులైలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2019 ఆగస్ట్ 3న ఏపీ డీజీపీగా సవాంగ్ బాధ్యతలు చేపట్టారు.ఐతే 2023 జులై వరకూ పదవీకాలం ఉన్నప్పటికీ.. ఆయనపై హఠాత్తుగా బదిలీ వేటు పడింది. జనరల్ అడ్మినిస్ట్రేషన్‌కు రిపోర్ట్ చేయాల్సిందిగా ప్రభుత్వం నుంచి మంగళవారం ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే, కేవలం రెండ్రోజుల వ్యవధిలో సవాంగ్‌ను కీలకమైన ఏపీపీఎస్సీ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అంతటా చర్చ కొనసాగుతోంది.



## సీఎం కేసీఆర్ పుట్టినరోజు.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అరెస్ట్

హైదారాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేడు(ఫిబ్రవరి17) ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు రేవంత్‌ను జూబ్లీహిల్స్‌లోని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల వైఖరి పట్ల కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలుత రేవంత్ రెడ్డిని లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు తరువాత గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తనను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న వీడియోను వీడియోని రేవంత్ తన ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈ ట్వీట్‌లో సీఎం కేసీఆర్ వైఖరిని రేవంత్ ఎండగట్టారు. 'కేసీఆర్ తన నీడకు కూడా భయపడుతున్నాడు. కేసీఆర్ తన పుట్టినరోజు జరుపుకునేందుకు వీలుగా వరుసగా రెండో రోజు కూడా నన్ను అరెస్ట్ చేశారు. ఓవైపు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకుంటుంటే.. పుట్టినరోజులు జరుపుకోవడానికి ఇదేనా సమయం..' అంటూ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు.అంతకుముందు, కేసీఆర్ పుట్టినరోజుపై రేవంత్ రెడ్డి ట్విట్టర్‌లో వ్యంగ్యంగా స్పందించారు. ఊసరవెల్లి ఫోటోతో పుట్టిన రోజు శుభాకాంక్షలు అని పోస్టు చేశారు. కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ రేవంత్ చేసిన ఈ ట్వీట్‌పై టీఆర్ఎస్ మద్దతుదారులు ఫైర్ అవుతుంటే.. కాంగ్రెస్ మద్దతుదారులు రేవంత్ ట్వీట్‌ను సమర్థిస్తున్నారు.



## థర్డ్ ఫ్రంట్, ఏ ఫ్రంట్ అవసరం లేదు: ఎమ్మెల్సీ కవిత

తిరుపతి: తెలంగాణ సీఎం కేసీఆర్ కూతరు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశానికి థర్డ్ ఫ్రంట్, ఏ ఫ్రంట్ అవసరం లేదన్నారు. ఈ రోజు శ్రీవారిని కవిత దంపతులు దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనూ టీఆర్ఎస్ చక్రం తిప్పుతుందన్నారు. తెలంగాణలో 105 అసెంబ్లీ స్థానాల్లో డిపాజిట్లు కూడా రాని బీజేపీ టీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తుందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని బీజేపీ కోల్పోయిందని కవిత అన్నారు. ప్రధాని మోడీపై టీఎస్ సీఎం కేసీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. దేశానికి మోడీ ఏమీ చేయడం లేదన్నారు. మోడీ అనుసరిస్తున్న అభివృద్ధి విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీజేపీ ముక్త్ భారత్ సాధించే దిశగా ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారు. బీజేపీ, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కొత్త కూటమిని తయారు చేయడానికి కృషి చేస్తున్నారు. సీఎంలు మమత, స్టాలిన్, ఉద్ధవ్, విజయన్ తదితర నేతలతో మాట్లాడుతూ ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కూతురు కవిత తిరుమలలో మాట్లాడుతూ దేశానికి థర్డ్ ఫ్రంట్, ఏ ఫ్రంట్ అవసరం లేదనడం గమనార్హం.

### షర్మిల పార్టీ పెట్టకూడదా : హోం మంత్రి సుచరిత

గుంటూరు: హోం మంత్రి సుచరిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక మహిళగా వైఎస్ షర్మిల పార్టీ పెట్టకూడదా అని ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించారు. తెలంగాణలో పార్టీ పెడితే రాష్ట్రానికి రాకుండా తరివేశామంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మహిళ సొంతంగా పార్టీ పెట్టుకుంటే తప్పుగా ఎందుకు కనపడుతుందని ఆమె నిలదీశారు. టీడీపీ పాలనలో మహిళా సాధికారత సాధించినట్లైతే ఎందుకు 23 స్థానాలకే పరిమితమయ్యారని ఆమె ప్రశ్నించారు.



### జిల్లాల విభజన అనాలోచిత నిర్ణయం: సోమిరెడ్డి

అమరావతి: ఏపీలో పార్లమెంట్ పరిధిని ఆధారంగా చేసుకుని జిల్లాలను విభజించడం అనాలోచిత నిర్ణయమని టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మీడియాతో ఆయన ఇక్కడ మాట్లాడారు. పార్లమెంట్ పరిధికి జిల్లా ఏర్పాటుకు సంబంధం లేదన్నారు. 2026లో దేశ వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనతో సరిహద్దులు మారతాయని ఆయన పేర్కొన్నారు. అప్పుడు మళ్లీ జిల్లాలను మారుస్తారా అని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ సరిహద్దులను పక్కనపెట్టి జిల్లాల విభజన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## తెలంగాణలో రైతు బీమా పథకంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: రాష్ట్రంలో రైతు బీమా పథకంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వైఎస్సార్‌టీసీ నేత గట్టు రామచంద్రరావు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. రైతు భీమా అమలకు వయో పరిమితి విధించడంపై కోర్ట్‌లో పిల్ దాఖలు చేయగా...హైకోర్టు స్వీకరించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. 6 వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా గట్టు రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ... ఏ పథకంలో కూడా వివక్ష ఉండకూడదన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ప్రభుత్వ పథకాల్లో వివక్ష తగదని తెలిపారు. 59 ఏళ్ళు పై బడిన రైతులు 24 లక్షల మంది రైతులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో 59 యేళ్లు ఉన్న వాళ్ళే రైతులుగా పరిగణించడం అన్యాయమని అన్నారు. 59 ఏళ్ళు దాటిన వారికి ఎందుకు భీమా వర్తింపజేయరని గట్టురామచంద్రరావు ప్రశ్నించారు.



# సంపాదకీయం

శుక్రవారం 18 ఫిబ్రవరి 2022

## ఎంతటి వారైనా శిక్షార్హులే....

సమన్యాయం భారత రాజ్యాంగం విశిష్టత. రైట్ టు ఈక్వాలిటీ భారతీయులందరి ప్రాథమిక హక్కు. చట్టం ముందు అందరూ సమానమే.. అందుకే లాలూ ప్రసాద్ యాదవ్ నుంచి ఓం ప్రకాష్ చౌతాలా వరకూ ఎవరైనా నేరం చేస్తే శిక్ష అనుభవించాల్సిందే.. చట్టానికి రాజూ పేదా భేదం లేదు. తప్పెవ్వరిదైనా నిగ్గుతేల్చేస్తుంది న్యాయం. పశువుల మేత మనుషులే మేసినా, రైతన్నల్ని తొక్కించేసినా నేరం రుజువైతే ఇక అంతే?. అంతా ఊచలల్లెక్కించాల్సిందే? పశు దాణా కుంభకోణం కేసులో ఐదో నేరంలోనూ లాలూ ప్రసాద్ యాదవ్ దోషిగా సీబీఐ స్పెషల్ కోర్టు తేల్చడం తెలిసిందే. ఇక శిక్షే తరువాయి.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ సారథ్యంలో దేశం స్వయంగా రాసుకుని, అమలు చేస్తోన్న కానిస్టిట్యూషన్ ఎదుట సర్వమానవాళీ సమానమేనని మరోమారు రుజువు చేసింది పాతికేళ్ల క్రితంనాటి లాలూ ప్రసాద్ యాదవ్ అవినీతి కుంభకోణం దాణా కేసులో సీబీఐ స్పెషల్ కోర్టు తాజా తీర్పు. భారత దేశంలోని ప్రతి వ్యక్తికీ ఈక్వాలిటీ బిఫోర్ లా అనే అత్యున్నత న్యాయం అంది తీరాల్సిందేనని భారత రాజ్యాంగం నొక్కి చెపుతోంది. దానర్థం ఈ గడ్డ మీద పుట్టిన ప్రతి బిడ్డా చట్టం ఎదుట సమానమే.నేరం చేస్తే శిక్ష తథ్యం.. పేద, ధనిక, సామాన్యుడు, అపర కుబేరుడూ తేడాలకు తావేలేదు. చట్టం ముందు అంతా ఒక్కటే. చట్టం ఎదుట అందరూ సమానమే. మతపరమైన, ప్రాంతీయపరమైన, లింగ పరమైన భేదాల్లేవని భారత సర్వోన్నత రాజ్యాంగం నిర్వచిస్తుంది. సర్వసత్తాక గణతంత్ర రాజ్యంలో రాజూ, మంత్రీ, పేద, ధనిక తేడా లేకుండా అందరికీ సర్వసమానంగా సమన్యాయం దక్కాలి. ఈ సర్వసత్తాక గణతంత్ర రాజ్యంలో నేరం చేస్తే శిక్ష తప్పదు అన్నది రాజ్యాంగం సాక్షిగా మరోమారు రుజువైంది. ఎంతటి ఘనాపాటి అయినా, ఎంతటి ప్రముఖుడైనా, రాజకీయాల్లో కాకలు తీరన యోధుడైనా భారతీయ శిక్షాస్మృతి పరిధిలోకి రాకతప్పదు. నేరం చేస్తే శిక్షను అనుభవించక తప్పదు.కాకపోతే కాస్త అటూ ఇటూ? కానీ నేరస్తుడికి శిక్ష మాత్రం ఖాయం. ఒకటి రెండేళ్ళు కాలయాపనా జరగొచ్చు. ఇంకా చెప్పాలంటే పాతికేళ్ళు కూడా పట్టొచ్చు. కానీ శిక్షనుంచి తప్పించుకోగలననుకోవడం అవివేకమే అవుతుందన్నది సుస్పష్టమైన అంశం. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే లాలూ ప్రసాద్ యాదవ్. బీహార్‌ని అప్రతిహతంగా పరిపాలించి, సుదీర్ఘకాలం బీహార్‌ని కనుసంజ్ఞలతో ఆదేశించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ నేరానికి పాతికేళ్ళ తరువాత కూడా శిక్ష తప్పలేదు. ఒక్క లాలూయే కాదు. ఎవ్వరైనా అంతిమంగా భారత దేశన్యాయవ్యవస్థను గౌరవించి తీరాల్సిందే. భారత రాజ్యాంగాన్ని అనుసరించి తీరాల్సిందేనని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.139.35 కోట్ల ప్రజాధనాన్ని మింగేసిన పోడ్డర్ స్కాం అవినీతి కుంభకోణంలోని ఐదోకేసులో కూడా సీబీఐ స్పెషల్ కోర్టు ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ని దోషిగా తేల్చింది. ప్రజాక్షేత్రంలో నిలబడి, ప్రజాధనాన్నే దోచుకునే వాళ్ళెవరికైనా లాలూపై తాజా తీర్పు సరియైన గుణపాఠంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. అందుకే ప్రజాపాలన ముసుగులో అవినీతికి పాల్పడే వారు అధికారం ఉంది కదా అని ఎలాగోలా తప్పించుకోగలమనుకుంటే పప్పులో కాలసినట్టేనని లాలూ కేసు తేల్చి చెప్పింది.లాలూ ప్రసాద్ యాదవ్ అధికారంలో ఉండగా, 1990–1995 మధ్య కాలంలో పశువుల దాణా కోసం కేటాయించిన రూ.139 కోట్లను డొరాండా ట్రెజరీ నుంచి అక్రమంగా డ్రాచేసినట్టు సీబీఐ స్పెషల్ కోర్టు తేల్చి చెప్పింది. దాణా కుంభకోణం కేసుగా ప్రాచుర్యంపొందిన ఈ నేరంలో మొత్తం ఐదు కేసులకు గాను గతంలో నాలుగు కేసుల్లో లాలూని సీబీఐ స్పెషల్ కోర్టు దోషిగా తేల్చింది. 25 ఏళ్ల తర్వాత సీబీఐ కోర్టు ఈ తీర్పును వెలువరించింది. అయితే ఈ దాణా కుంభకోణంలో ఏకంగా రూ.950 కోట్ల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.గతంలో ఉన్న నాలుగు కేసులతో సహా మొత్తం ఐదు కేసుల్లో రూ.950 కోట్ల దాణా కుంభకోణానికి సంబంధించినదీ కేసు. అందులో మొదటిది రూ.37.7 కోట్ల వ్యవహారం కాగా, రెండవది ఛైబాసా ట్రెజరీ నుంచి రూ.33.13 కోట్ల రూపాయలను అక్రమంగా డ్రాచేసిన కేసు.. ఇక మూడవ కేసు రూ.89.27 కోట్ల రూపాయల డియోఘర్ ట్రెజరీ కేసు. ఆ తర్వాత చిట్టచివరిది దమ్కా ట్రెజరీ నుంచి రూ.3.6 కోట్ల రూపాయలను అక్రమంగా డ్రా చేసిన ఈ వ్యవహారం. పాతికేళ్ల అనంతరం ఈ చివరి కేసులో సైతం లాలూ ప్రసాద్ యాదవ్ ని కోర్టు దోషిగా తేల్చింది.గతంలో దుమ్కా ట్రెజరీ అక్రమ విత్‌డ్రాయల్ కేసులో ఐదేళ్ళు, డియోఘర్ ట్రెజరీ కేసులో నాలుగేళ్ళు జైలు శిక్ష పడింది లాలూయాదవ్‌కి. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 14 ఏళ్ళు జైలు శిక్ష విధించారు లాలూ ప్రసాద్‌కి. యిందులో 3.5 యేళ్ల శిక్షాకాలాన్ని లాలూ జైల్లో పూర్తి చేసుకున్నారు. తాజాగా ఐదో కేసులో సైతం లాలూని దోషిగా తేల్చుతూ రాంచీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు ఇచ్చింది. దాణా కుంభకోణంలో ఇదే అతిపెద్ద కేసు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 575 మంది సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. ఈ కేసులో ఆగస్టు7, 2021న వాదనలు పూర్తయ్యాయి. లాలూతో సహా మరో 98 మంది నిందితులు రాంచీ సీబీఐ స్పెషల్ కోర్టుకి హాజరయ్యారు. లాలూ ప్రసాద్‌కి కోర్టు ఎటువంటి శిక్ష విధిస్తుంది అనేది ఫిబ్రవరి 21న ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది.కేవలం లాలూ విషయంలోనే కాదు దేశవ్యాప్తంగా అనేక మంది హేమాహేమీలకు, తలలు పండిన రాజకీయ నేతలకూ న్యాయక్షేత్రంలో చుక్కెదురయ్యింది. ఒకరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటూ, లేదా ప్రజా ప్రతినిధులుగా అత్యున్నత బాధ్యతల్లో ఉంటూ అవినీతి మురికిలో నిండా మునిగిన ప్రముఖుల చరిత్ర ఎల్లప్పుడూ నల్ల సిరాతో రాసే ఉంటుంది. అది అంత త్వరగా చెరిగిపోదు. ఇది చరిత్ర చెప్పిన సత్యం.అలాంటి కోవలోకే వస్తారు హర్యాణా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి) అధినేత ఓం ప్రకాష్ చౌతాలా. జూనియర్ బేసిక్ టీచర్ ట్రైనింగ్ రిక్రూట్‌మెంట్ స్కాంలో దోషిగా నిలిచిన ఓంప్రకాష్ చౌతాలాకి 2013లో కోర్టు 10 ఏళ్ళు జైలు శిక్ష విధించింది.ఇక జార్ఖండ్ ముక్తి మోర్చా నేత శిబూ సోరెన్ బొగ్గు కుంభకోణం కేసులో ఎన్ని ఆరోపణలు ఎదుర్కొన్నారో తెలిసిందే. 2004–2006 మధ్య శిబూ సోరెన్ కేంద్ర మంత్రివర్గంలో కోల్ పోర్ట్‌ఫోలియో బాధ్యతల్లో ఉన్నప్పుడు కోల్ బ్లాక్ కేటాయింపుల్లో అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

# ప్రకాశం జిల్లాలో కొత్తరకం దందా

ఒంగోలు, ఫిబ్రవరి 17, ()ప్రకాశం జిల్లాలో కొత్తరకం దందాకు తెరలేచింది. 'జిల్లా'లో తరలించే గ్రానైట్ లారీల నుంచి వైసీపీ ద్వితీయశ్రేణి నేతలు వసూళ్లు మొదలుపెట్టారు. ఎప్పుడు ఏ లారీ ఎక్కడికి బయలుదేరుతుందనే సమాచారం తెలుసుకోవడం.. దారిలో కాపు కాసేయడం డబ్బులు కొట్టేయడమే ఈ దందా. అయితే రూపాయి పెట్టుబడి లేకుండా రోజూ వేలకు వేలు వస్తుండటంతో కొత్త ముఠాలు బయలుదేరాయి. మాదంటే మాది అంటూ గొడవలు జరుగుతున్నాయి.మార్టూరు కేంద్రంగా గ్రానైట్‌ని అక్రమంగా తరించేందుకు అధికారపార్టీలో లోకల్ లీడర్ల మధ్య పోటీ పెరగడంతో బండారం బయటపడుతోంది. ఒకరికి చెందిన లారీల సమాచారాన్ని మరొకరు పోలీసులకు ఇస్తుండటంతో గొడవలు జరిగి పంచాయితీలు పార్టీ పెద్దల వద్దకి చేరుతున్నాయట. మార్టూరు మండలం రాజుపాలెంలో బిల్లులు లేకుండా వెళ్తోన్న ఓ వర్గానికి చెందిన లారీని మరోవర్గం నిలిపి వేయండంలో.. వ్యవహారం పరస్పరం దాడుల వరకు వెళ్లిందట.గ్రానైట్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న రెండు వర్గాల్లో ఒకరు మంత్రి బాలినేని పేరును వాడుతుండగా మరొకరు తాము పర్చూరు వైసీపీ ఇంఛార్జ్ రావి రామనాథంబాబు వర్గీయులుగా చెప్పుకొంటున్నారట. అయితే వారికి నిజంగా నేతలు మద్దతుగా ఉన్నారా అంటే లేదట. వీరంతా ఆ నేతల వద్ద తమకున్న పలుకుబడిని పెట్టుబడిగా పెట్టి అక్రమ దందా సాగిస్తున్నట్టు సమాచారం. ఇటీవల కోనంకికి చెందిన ఓ నాయకుడు మంత్రి బాలినేని పేరు చెప్పి అక్రమ వ్యాపారం ప్రారంభించారట. అది తెలిసి కస్సుమన్న యద్దనపూడి, మార్టూరు మండలాలకు చెందిన రామనాథంబాబు వర్గంగా చెప్పుకొంటోన్న వైసీపీ నేతలు సర్పంచ్ భర్తపై దాడి చేశారు. తమకు అందాల్సినవి అందడంతో పోలీసులు ఈ ఘటనలో జోక్యం చేసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి.బల్లికురవ మండలంలో స్టీల్ గ్రే గ్రానైట్ తవ్వకాలు గతకొన్నేళ్లుగా జరుగుతున్నాయి. స్టీల్ గ్రే గ్రానైట్‌కి మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొంది. తవ్వకాల తర్వాత ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని ఎగ్గొట్టేందుకు బల్లికురువ, మార్టూరు కేంద్రంగా ఉన్న కటింగ్ ఫ్యాక్టరీలకు దొంగచాటుగా రాయిని తరలిస్తున్నారట. నిబంధనల ప్రకారం ఒక్కో లారీకి 90 వేల నుంచి లక్షా 30 వేల వరకు రాయల్టీ, జీఎస్టీ కట్టాలి. ప్రభుత్వానికి ట్యాక్స్ ఎగ్గొట్టి గతంలో గ్రానైట్ రాళు తరలించేందుకు గుంటూరు జిల్లా చిలకలూరిపేట కేంద్రంగా ఓ ముఠా నకిలీ వే బిల్లులు తయారు చేసింది. ఆ ఘటనలో నకిలీ వేబిల్లులు తయారు చేసిన ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ వే బిల్లులతో దాదాపు 290 కోట్ల వ్యాపారం చేసి.. ప్రభుత్వానికి 85 కోట్ల రాయల్టీని ఎగ్గొట్టినట్టు పోలీసులు గుర్తించారట.ఆ కేసు తర్వాత రూటు మార్చిన అక్రమార్కులు గ్రానైట్‌ను తరలించేందుకు లోకల్‌గా ఒక్కో లారీకి ఏడు వేల నుంచి పదివేలు వసూలు చేస్తున్నారట. మైనింగ్, పోలీస్, విజిలెన్స్ అధికారులకు ఆ మొత్తం నుంచి సర్దుతున్నారట. లాభాలు భారీస్థాయిలో ఉండటంతో అధికారపార్టీ లీడర్లు రాత్రికి రాత్రి పదుల సంఖ్యలో లారీలను జిల్లా సరిహద్దులు దాటించేస్తున్నారట. వ్యాపారం లాభసాటిగా ఉండటంతో వారు వర్గాలుగా విడిపోవడం.. ఒకరి లారీల సమాచారాన్ని మరొకరు పోలీసులకు ఇస్తుండటంతో వ్యవహారం రచ్చకెక్కుతోందట. పట్టుకునేందుకు వచ్చిన పోలీసులకు సైతం మంత్రి బాలినేని పేరుతో పాటు రావి రామనాథంబాబు పేర్లు చెప్పి బెదిరిస్తుండటంతో ఏమీ చేయలేక వెనక్కు వెళ్లాల్సి వస్తుందట.ఒకటిరెండు సందర్భాలలో లారీలను పట్టుకున్న పోలీసులు బాగానే ఆర్జిస్తున్నారట. అక్రమ వ్యాపారాన్ని పోలీసులు మంత్రి బాలినేనితోపాటు రామనాథంబాబు దృష్టికి తీసుకెళ్లారట. వారు ఎటొచ్చి వ్యవహారాన్ని నడుపుతోంది వైసీపీ నేతలే కావడంతో ఏం చెప్పాలో అర్థంకాక ఇరకాటంలో పడుతున్నారట. దీంతో గ్రానైట్ అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు కొత్త స్కెచ్‌లు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. మంత్రి బాలినేని కూడా అక్రమ రవాణా విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సంకేతాలు ఇచ్చేశారట. మంత్రి చెప్పారని పోలీసులు యాక్షన్ మొదలుపెడతారా? తమకొచ్చే పావలా బేడాలను వదిలేసుకుంటారా? అన్నది చర్చ. కేసులు పెడితే అధికార పార్టీ నేతల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో పోలీసులకు, అధికారులకు తెలియంది కాదు. అందుకే గ్రానైట్ అక్రమ రవాణా మూడు లారీలు.. ఆరు రాళ్లగా సాఫీగా సాగిపోతోంది.

# స్టీల్ ప్లాంట్ లో కోకింగ్ కోల్ కొరత

విశాఖపట్టణం, ఫిబ్రవరి 18, విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కోకింగ్ కోల్ కొరత ఏర్పడింది. ఉక్కు ఉత్పత్తిలో కోకింగ్ కోల్‌కి ప్రధాన భూమిక కావడంతో దాని కొరత కారణంగా బ్లాస్ట్ ఫర్నేస్ 3 ని మూసి వేశారు అధికారులు. దీంతో రోజుకు సరాసరి 15 వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి నిలిచిపోయింది. ఆస్ట్రేలియా నుంచి లక్ష టన్నుల కోకింగ్ కోల్ ని దిగుమతి చేసుకున్నా దానికి సకాలంలో డబ్బు చెల్లించలేకపోయింది స్టీల్ ప్లాంట్ యాజమాన్యం. దీంతో ఆస్ట్రేలియా నుంచి గంగవరం వచ్చిన కోకింగ్ కోల్ షిప్ వెనక్కి వెళ్ళిపోయింది. విషయం తెలిసి స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా దాన్ని కొనుగోలు చేసింది. అయితే ప్లాంట్ ప్రైవేటీకరణ నేపథ్యంలో నష్టాలను చూపడానికి కోకింగ్ కోల్ నిల్వలను ఉంచుకోక పోగా బ్లాస్ట్ ఫర్నేస్ 3 ని మూసివేసేలా యాజమాన్యం కుట్ర పన్నుతోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు చాలా ఆవేదన కలిగిస్తున్నాయని అంటున్నారు కార్మికులు. ప్లాంట్ ప్రస్తుతం 6.3 మిలియన్ల ఉత్పాదకత దాటి 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి వైపు పరుగులు తీస్తోంది. అయితే నెల రోజుల క్రితం నుంచి కోకింగ్ కోల్ కొరత భారీ కుదుపునకు గురిచేస్తోంది. సాధారణంగా ఆరునెలల కు సరిపడే కోకింగ్ కోల్ నిల్వలు గతంలో ఉండేవి. ప్రైవేటీకరణ, కోవిడ్ నేపథ్యంలో ఆ నిల్వలు భారీగా పడిపోయాయి. కోకింగ్ కోల్ ఆస్ట్రేలియా, ఇండోనేషియాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే జనవరి నెల చివరి వారంలో ఆస్ట్రేలియా నుంచి గంగవరం పోర్ట్ కి లక్ష టన్నుల కోకింగ్ కోల్ షిప్ వచ్చింది. అయితే దానికి నగదు చెల్లించి తీసుకోవాలి. కానీ అందుకు అవసరమైన 12 కోట్ల వర్కింగ్ కాపిటల్ లేకపోవడంతో స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బ్యాంక్ ఋణాలవైపు చూసింది. ప్రైవేటీకరణ ప్రకటన నేపథ్యంలో ఏ బ్యాంక్ కూడా సహకరించకపోవడంతో నగదు చెల్లించలేకపోయింది స్టీల్ ప్లాంట్ యాజమాన్యం. దీంతో కంసైన్మెంట్ రద్దయింది. అసలే ప్రపంచ వ్యాప్తంగా తీవ్రంగా డిమాండ్ ఉన్న నేపథ్యంలో గంగవరం పోర్ట్ కు వచ్చిన కోకింగ్ కోల్ వెనక్కి వెళ్ళిపోయింది. విషయం తెలుసుకున్న స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 12 వేల కోట్లు చెల్లించి దాన్ని తీసేసుకుంది. దాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలో ఉన్న అన్ని ఉక్కు కంపెనీ లకు అందించింది.సుమారు రూ.2.50 లక్షల కోట్ల ఆస్తులు ఉన్న స్టీల్ ప్లాంట్ రూ. 12 వేల కోట్లు చెల్లించలేక రోజుకు 15 వేల టన్నుల ఉత్పత్తి ని నిలిపివేసిందంటే కార్మిక సంఘాలు జీర్ణించుకోలేకపోతున్నాయ్. ఇది సాధారణ విషయం ఎంతమాత్రం కాదనీ, ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కోకింగ్ కోల్ ని ఐరన్ ఓర్ తో కలిపి ఉక్కు తయారీలో వాడుతారు. మన రాష్ట్రంలో, దేశంలో లభించే ఉక్కు కూడా వినియోగించవచ్చు. కానీ ఈ కోల్ లో బూడిద పరిణామం ఎక్కువ ఉంటుంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియాల నుంచి దిగుమతి చేసుకునే కోకింగ్ కోల్ లో బూడిద పరిణామం సున్నా శాతం కాగా దాని నుంచి వెలువడే ఉష్ణోగ్రత సాధారణ కోల్ కంటే 100 రెట్లు ఎక్కువ. దానికి తోడు కోకింగ్ కోల్ విడుదల చేసే గ్యాస్ నుంచి రోలింగ్ షాప్స్, మెల్టింగ్ యూనిట్స్ లాంటివి తక్కువ సమయంలో నాణ్యమైన ఉత్పత్తికి దోహదం చేస్తుంది. అంతటి ప్రధానమైన వనరు విషయంలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరి పై కార్మిక లోకం మండిపడుతోంది.ఒక్క కోకింగ్ కోల్ విషయంలోనే కాదు, మిగతా అన్ని విషయాల్లోనూ ఇదే వైఖరిని అవలంభిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కార్మిక సంఘ నేతలు. స్పేర్ పార్ట్ దగ్గరనుంచి పలు యూనిట్ల పర్యవేక్షణ వరకు ఉద్దేశ్యపుర్వకంగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నది కార్మిక నేతల విమర్శ. భారత దేశంలోనే అతిపెద్ద స్టీల్ ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగ సంస్థ అయిన స్టీల్ ప్లాంట్ లో ప్రస్తుతం ఏదైనా ముఖ్యమైన పార్ట్స్ పోతే వాటి విడిభాగాలకోసం ఒక్కోసారి విదేశాలనుంచి కూడా తెప్పించాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఏదైనా సమస్య తలెత్తితే ఇక దాన్ని ఔట్ సోర్స్ కి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఇవన్నీ ప్లాంట్ సామర్ధ్యాన్ని దెబ్బతీసే, దాని ద్వారా ప్రైవేటీకరణను సులభవంతం చేసే కుట్ర ఇది అన్నది కార్మిక నేతల గగ్గోలు.కోకింగ్ కోల్ కొరత విషయం తెలిసి ఈనెల 3న ప్లాంట్ ఇండిపెండెంట్ డైరెక్టర్లు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఇలా జరిగితే నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకునేవాళ్ళు కానీ ఈసారి అత్యవసర సమావేశం జరిగినా సంతాపం ప్రకటించి వెళ్లిపోయారన్నది కార్మికుల ఘోష. ఇప్పటికైనా ప్రైవేటీకరణతో సంబంధం లేకుండా ప్లాంట్ ఉత్పత్తిని పూర్తిస్తాయిలో తిరిగి పునరుద్ధరించాలని కార్మికులు కోరుతున్నారు.

# అప్పలరాజు కి ఇంటి నుంచే సెగ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17, )మంత్రి పదవి వచ్చిన తర్వాత మా డాక్టర్ మారిపోయారు. నిన్న మొన్నటివరకు ఆప్యాయంగా పలకరించే ఆయన ఇప్పుడు కనిపిస్తే చాలు ముఖం చాటేస్తున్నారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ద్వితీయ శ్రేణి నేతలపై వ్యూహాత్మక అణచివేత సాగుతోంది. ఇది ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా పలాస అధికార పార్టీ క్రింది స్థాయి నేతల్లో వ్యక్తమౌతున్న అభిప్రాయం. అసలు మంత్రి అప్పలరాజు పై సొంత పార్టీలో ఇంత వ్యతిరేకత వ్యక్తమవ్వటానికి కారణాలేంటి?మంత్రి అప్పలరాజు.. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర రాజకీయాల్లో అతికొద్ది మందికి మాత్రమే దక్కే అద్భుత అవకాశం ఆయన సొంతమయ్యింది. సామాజిక సమీకరణాలు కలిసిరావడంతో మొదటిసారి ఎమ్మెల్యే అయిన అప్పలరాజు ఏకంగా మంత్రి అయ్యిపోయారు. మోపిదేవి వెంకటరమణ రాజ్యసభకు వెళ్లటంతో ఆ స్థానంలో అప్పలరాజుకు జగన్ మంత్రిపదవి ఆఫర్ ఇచ్చారు. జిల్లాలో ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్లను ప్రక్కనపెట్టి మరీ అప్పలరాజు వైపు వైసీపీ బాస్ మొగ్గు చూపారు. తమ నాయకుడికి మంత్రి పదవి రావటంతో పలాస వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలు సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ ఆనందం కార్యకర్తలల్లో సన్నగిల్లుతోందట. అప్పలరాజుపై ప్రస్తుతం పాలసలోని ద్వితీయ శ్రేణి నేతకు రగిలిపోతున్నారు. అయిన వారికి కంచాల్లో.. కాని వారికి విస్తరిలో అన్నట్టు మంత్రిగారు వ్యవహరిస్తున్నారట. ఒక్కమాటలో చెప్పాలంటే మంత్రిగారి ఏకపక్ష నియంతృత్వ ధోరణితో క్యాడర్ విసిగిపోతున్నారట. మంత్రి అయ్యాక అప్పలరాజు తీరును గమనిస్తున్న సన్నిహితులు అస్సలు మా డాక్టర్ గారు ఈయనేనా అనుకుంటున్నారట.మంత్రి అప్పలరాజు వ్యవహార శైలిపై ఇప్పటికే జిల్లా సీనియర్లు ఆగ్రహంతో ఉన్నట్టు సమాచారం. ఇక నియోజకవర్గంలో కూడా మూడు గ్రూపులు, నాలుగు వర్గాలుగా అసమ్మతి సాగుతోంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ప్రక్కన పెట్టి మంత్రిగారి ఇలాకాల్లో తిరిగే నేతలకే అందలం ఎక్కిస్తున్నారనే టాక్ వైకాపా వర్గాల్లో వినిపిస్తోంది. పలాస అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నేతల పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న మాదిరిగా తయారయ్యింది. ఆవేదనను జిల్లా పెద్దలకు చెప్పుకుందామన్నా వినే నాథుడే కనపడటం లేదు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా మారుతాయో అన్న టెన్షన్ పలాస వైసీపీ లో కనిపిస్తోంది

# డాక్టర్ పద్మావతి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

## సిపిఐ

ఎమ్మిగనూరు పట్టణంలో మచాని గంగప్ప ప్రభుత్వ వైద్యశాలయందు డాక్టర్ పద్మావతి గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సక్రమంగా వైద్యం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని స్త్రీలకు రక్తం సరిగా లేదని ఉమ్మినీరు లేదని ఆపరేషన్ చేసిన కుట్టు నిలబడమని గర్భ సంచి పాడైన డెలివరీకి వచ్చిన వారితో మాట్లాడడం సరికాదని సిపిఐ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ జ్యోతి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి తిమ్మగురుడు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యన్న మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి గర్భిణీ స్త్రీకి వైద్యం అందాలి డెలివరీ నార్మల్ అయినా సిజేరియన్ అయినా వైద్యశాలలో నే జరగాలి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో వేలకు వేలు డబ్బులు చెల్లించలేక వైద్యశాలకు వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాల కు అదనంగా ఒక డైరెక్టర్ ను నియమించాలి 24 గంటలు వైద్య సేవలు అందించాలి స్కానింగ్ నెలకు రెండు సార్లు నిర్వహించాలి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ కర్నూలు జీ జి హెచ్ కు రెఫర్ చేయడం మానాలి వైద్యశాలయందు ప్రతి ఒక్కరికీ వైద్యం అందింత వరుకు సిపిఐ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కె సి జబ్బర్, బాలరాజు, ఎసురాజు, సమీ ఉల్ల ,కాజా ,ఇస్మాయిల్ ,సోహైల్ ముదస్సిర్, సమీర్, చిన్న ,నూరు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో స్పెషల్ స్టేటస్‌పై పాలిటిక్స్

విజయవాడ, ఫిబ్రవరి 17, (ఏపీలో స్పెషల్ స్టేటస్‌పై మళ్ళీ పాలిటిక్స్ నడుస్తున్నాయి..హోదాని సాధించే పని చూడకుండా రాజకీయ పార్టీలు కేవలం రాజకీయం నడపడంలోనే ముందు ఉన్నాయి..అధికార వైసీపీ కావొచ్చు?ప్రతిపక్ష టీడీపీ కావొచ్చు..అలాగే జనసేన కావొచ్చు..ప్రతి పార్టీ హోదాపై రాజకీయం చేస్తున్నాయి తప్ప..పోరాడి ఎలా సాధించాలనే కార్యక్రమం చేయడం లేదు. అసలు హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా, హోదా ఇవ్వలేం, ప్యాకేజ్ ఇస్తామని చెప్పారు. సరే బాబు కూడా ప్యాకేజ్‌కు ఒప్పుకున్నారుకానీ వేరే రాష్ట్రాలకు హోదా ఇస్తూ, ఏపీకి మాత్రం ఇవ్వలేమని చెప్పడంతో చంద్రబాబు సైతం, కేంద్రంపై పోరాటం చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ సైతం పోరాడారు. కాకపోతే ఒకరిపై ఒకరు పోరాడారు తప్ప?కేంద్రంపై మాత్రం పోరాడలేదు. ఇప్పుడు వైసీపీ అధికారంలో ఉన్నా సరే హోదాపై పోరాటం చేయడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం తెగ హడావిడి చేసేశారు..అసలు మా జగనన్నకు అధికారం ఇస్తే హోదా సాధించేస్తారని వైసీపీ కార్యకర్తలు బాగా ప్రచారం చేశారు.కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం అసలు నోరు తెరవడం లేదు?హోదాపై పోరాడితే కేంద్రం ఎక్కడ ఇబ్బంది పెడుతుందనే భయం వైసీపీలో ఉన్నట్లు ఉంది. ఇటు టీడీపీ సైతం అదే తీరులో ఉంది?బీజేపీతో మళ్ళీ కలవాలని చూస్తూ, హోదాపై పోరాటమే చేయడం లేదు. ఇక జనసేన ఎలాగో బీజేపీతో పొత్తులో ఉంది. ఇలా మూడు పార్టీలు ఏదొకవిధంగా బీజేపీతో లాలుచీ పడుతూనే ఉన్నాయి.దీంతో హోదా అంశం ఇప్పటికీ తేలడం లేదు?తాజాగా విభజన హామీల ఎజెండాలో పెట్టి హోదా అంశాన్ని తీసేశారు. దీనిపై కేంద్రంతో పోరాడకుండా వైసీపీ–టీడీపీలు ఒకరిపై ఒకరిపై విమర్శలు చేసుకుంటున్నారు. మళ్ళీ స్టేటస్‌పై రాజకీయం చేస్తూ హోదా అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నాయి. ఇలా రెండు పార్టీల రాజకీయంగా మళ్ళీ మోసపోయేది ప్రజలే అని చెప్పొచ్చు. హోదా విషయంలో పదే పదే ముంచుతూనే ఉన్నారు.

# వారికి టిక్కెట్లు లేవు

## రెండు సార్లు ఓడిన వారికి క్లారిటీ

గుంటూరు, ఫిబ్రవరి 17, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈసారి ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే సీనియర్ నేతలను పక్కన పెట్టి యువతను ప్రోత్సహించాలన్న నిర్ణయానికి వచ్చారు. మరో వైపు వరసగా రెండు సార్లు ఓడిపోయిన వారికి కూడా ఈసారి టిక్కెట్ ఇవ్వడం కుదరని పని అని ఆయన చెబుతున్నట్లు తెలుస్తోంది. 2104 ఎన్నికలలో గెలిచి 2019 ఎన్నికల్లో ఓటమి పాలయితే పరవాలేదు. కానీ 2014, 2019 ఎన్నికల్లో వరసగా ఓటమి పాలయిన వారికి ఈసారి టిక్కెట్ దక్కే ఛాన్స్ లేదంటున్నారు. ఎందుకంటే 2014లో మోదీ ప్రభంజనంతో పాటు తన ఇమేజ్ కూడా పనిచేసింది. పవన్ కల్యాణ్ కూడా మద్దతిచ్చారు. అప్పుడే దాదాపు అరవై మందికి పైగా టీడీపీ నేతలు గెలవలేదు. ఇక 2019 ఎన్నికల్లో జగన్ వేవ్ బలంగా వీచింది. 2014లో ఓటమిపాలయినా వారిపై సానుభూతి పెద్దగా దక్కక పోవడాన్ని చంద్రబాబు వారి మైనస్ గా చూస్తున్నారు. 2024 లో జరిగే ఎన్నికల్లోనూ వీరికి సింపతీ వచ్చే అవకాశం లేదని చంద్రబాబు భావిస్తున్నారు. రాజాం, పాలకొండ, విజయనగరం జిల్లాలో కురుపాం, విశాఖ జిల్లాలోని మాడుగుల, అరకు, పాడేరు, తూర్పు గోదావరి జిల్లాలో తుని, పి. గన్నవరం, కొత్త పేట, రంపచోడవరం, కృష్ణా జిల్లాలో నూజివీడు, గుడివాడ, గంటూరు జిల్లాలో బాపట్ల, గుంటూరు ఈస్ట్, మాచర్ల, ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండ పాలెం, సంతనూతల పాడు, కందుకూరు, మార్కాపురం గిద్దలూరు, నెల్లూరు జిల్లాలో కోవూరు, వెంకటగిరి, ఉదయగిరి మినహా అన్ని నియోజకవర్గాలు, కడప జిల్లాలో రాజంపేట మినహా అన్ని నియోజకవర్గాలు, కర్నూలు జిల్లాలో అన్ని నియోజకవర్గాలు, చిత్తూరు జిల్లాలో కుప్పం, శ్రీకాళహస్తి, చిత్తూరు మినహా మిగిలిన నియోజకవర్గాలున్నాయి. వీటిపై ప్రత్యేక దృష్టి.... ఇక్కడ రెండుసార్లు వరసగా ఓటమి పాలయిన వారిలో కొందరు ఉన్నారు. 2019 ఎన్నికల్లో కొందరు అభ్యర్థులను మార్చినా వారు కూడా గెలవలేదు. రెండుసార్లు వరసగా ఓడిపోతే అక్కడ కొత్త అభ్యర్థులకు అవకాశమిస్తారట. ఈ నియోజకవర్గాలపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టాలని భావిస్తున్నారు. రెండు సార్లు వరసగా ఓటమి పాలయితే టిక్కెట్ ఇవ్వరట. అలాగే కేవలం ఆ నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయితే మాత్రం పరిశీలిస్తారట. దీంతో పాటు ఈ మూడేళ్ల నుంచి ఈ నియోజకవర్గాల్లో నేతల పెర్ఫార్మెన్స్ ను కూడా పరిశీలిస్తున్నారు. పనితీరు, ప్రజల్లో వారికున్న ఇమేజ్ ఆధారంగా టిక్కట్ల కేటాయింపునకు చంద్రబాబు సిద్ధమవుతున్నారు.

# టీడీపీకి తీపిగా సవాంగ్...

విజయవాడ, ఫిబ్రవరి 17, పదవిలో ఉన్నప్పుడు ఆయన ఏకపక్షంగా వ్యవహరించారు. పదవి దిగిపోయిన వెంటనే ఆయనలోని నిజాయితీ కన్పించింది. నో డౌట్ గౌతం సవాంగ్ నిజాయితీ అధికారి. ఆయన తన కెరీర్ లో ఎప్పుడూ ఆరోపణలను ఎదుర్కొనలేదు. అయితే గతంలో గౌతం సవాంగ్ ను టీడీపీ దారుణంగా విమర్శలు చేసింది. జగన్ రెడ్డి గౌతం సవాంగ్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని కూడా బుద్దా వెంకన్న లాంటి నేతలు విమర్శలు చేశారు. చంద్రబాబు ఇంటి వద్ద జోగి రమేష్ ఆందోళన చేసినప్పుడు కాని, తిరుపతి ఎయిర్ పోర్టులో చంద్రబాబును అడ్డుకున్నప్పుడు, విశాఖకు వెళ్లనివ్వకుండా నిరోధించినప్పుడు టీడీపీకి గౌతం సవాంగ్ లక్ష్యంగా మారారు. రాష్ట్రంలో ఐపీసీ బదులు వైసీపీ సెక్షన్లు నడుస్తున్నాయని కూడా చెప్పారు. అయితే గౌతం సవాంగ్ ను బదిలీ చేసిన తర్వాత మాత్రం తెలుగుదేశం పార్టీ టోన్ మారింది. సవాంగ్ పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉంది. ఇప్పుడు ఇలా.... గౌతమ్ సవాంగ్ ను బదిలీ చేయడం తప్పు అనే ధోరణిలో పార్టీ పై స్థాయి నుంచి కిందిస్థాయి నాయకులు మాట్లాడుతుండటం విశేషం. గౌతం సవాంగ్ ను అడ్డగోలుగా వాడుకుని జగన్ వదిలేశారని టీడీపీ ఆరోపిస్తుంది. గౌతం సవాంగ్ పై ఒక్కసారిగా ఇలా ప్రేమ పుట్టడానికి కారణం కొత్త డీజీపీ నియామకమేనంటున్నారు. కొత్త డీజీపీగా రాజేంద్ర నాథ్ రెడ్డి నియామకం అయిన తర్వాత తెలుగుదేశం పార్టీ నేతల వాయిస్ ఛేంజ్ అయింది. అధికారుల బదిలీ అనేది ముఖ్యమంత్రి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. ఆయన నిర్ణయం మేరకే అధికారులకు పోస్టింగ్ లు వస్తాయి. చంద్రబాబు అయినా, జగన్ అయినా తమకు అనుకూలంగా ఉన్న అధికారులనే కీలక పోస్టుల్లో నియమించుకుంటారు. కానీ నిన్నటి వరకూ చేదయిన గౌతం సవాంగ్ నేడు టీడీపీకి తీపిగా మారిపోయారు. జగన్ తీసుకునే ఏ నిర్ణయాన్ని టీడీపీ అంగీకరించదన్న విషయం మరోసారి స్పష్టమయింది.

# ఐఏఎస్ అధికారుల్లో అంతర్మధనం

విజయవాడ, ఫిబ్రవరి 17, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి ఉన్నతాధికారులు ఎందుకు వెళ్లిపోతున్నారు? తొలుత అన్నా అన్నా అంటూ అక్కున చేర్చుకున్న సీనియర్ ఐఏఎస్‌లు, విశ్రాంత ఉన్నతాధికారులను ఆ తర్వాత సీఎం జగన్ అత్యంత అవమానకర రీతిలో ఎందుకు జెల్లకొట్టి మరీ సాగనంపుతున్నారు? తాజాగా ప్రవీణ్ ప్రకాశ్, గౌతమ్ సవాంగ్‌లపై ఎందుకు బదిలీ వేటు పడిందనే అంశంపై వెలగపూడి సచివాలయం వేదికగా ఉన్నతాధికారుల్లో చర్చ మాత్రం రచ్చ రచ్చగా జరుగుతోంది. అంతేకాదు.. సీఎం జగన్ వ్యవహార శైలిపై కూడా ఈ సందర్భంగా చర్చకు వస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎల్.వి. సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. అయితే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్.వి. సుబ్రహ్మణ్యంని అదే పదవిలో కొనసాగించారు సీఎం జగన్. మరోవైపు సీఎంవోలోకి రిటైర్డ్ ఐఏఎస్‌లు పీవీ రమేష్, కల్లాం అజేయ్ రెడ్డిలను సైతం తీసుకున్నారు సీఎం జగన్. ఆ క్రమంలో అన్నా అన్నా అన్నీ మీరే అంటూ అటు సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యంతోపాటు ఇటు ఈ ఇద్దరు మాజీ ఐఏఎస్‌లను కూడా సీఎం ప్రోత్సహించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వంలో తామే అత్యంత కీలకమనే భావనలోకి సదరు అధికారులు సర్రున జారిపోయారు. అంతా ఒకే అనుకుంటున్న సమయంలో సరిగ్గా.. ఎల్వీ సుబ్రహ్మణ్యంను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్ట్ నుంచి తొలగించి.. బాపట్లకు సాగనంపేశారు. దాంతో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్థాయి ఎంటీ.. ఆయన్ని బాపట్ల పంపడం ఏమిటనే టాక్ అయితే ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ఐఏఎస్ అధికారులు అసోసియేషన్‌లో సైతం వైరల్ అయింది. దీని ద్వారా సీఎం జగన్ వైఖరి ఏమిటో ఐఏఎస్‌లకు కొద్దిగా అర్థమైందని సమాచారం. మరోవైపు.. తన పేషీలో ఉన్న పీవీ రమేష్, కల్లం అజేయ్ రెడ్డిల అధికారాలకు సైతం సీఎం జగన్ కట్ చేశారు. దీంతో సీఎం జగన్ అంటే ఏమిటో వీరిద్దరికీ బాగా అర్థమైందని.. జననేత గారి పనులన్నీ పొమ్మన లేకుండా పొగపెట్టేలా ఉంటాయంటూ పీవీ రమేష్.. తన సన్నిహితుల వద్ద పేర్కొని.. అక్కడ నుంచి చాలా కూల్‌గా జారుకున్నారని.. కానీ మరో మాజీ ఐఏఎస్ కల్లం అజేయ్ రెడ్డి మాత్రం.. అదే సీటులో ఉంటూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. అయితే ఈ మాజీ ఐఏఎస్ కల్లాం అజేయ్ రెడ్డితో న్యాయమూర్తులపై ఎంత విషం కక్కించాలో సీఎం జగన్ అంతా కక్కించారని.. ఆ తర్వాత ఆయనతో పని అయిపోయిందని భావించి.. సదరు కల్లాం గారిని సైడ్ చేశారనే టాక్ సైతం వెలగపూడి వేదికగా నాడు నడిచింది. నాటి సీఎంవోలో ఒకానొక సమయంలో మగమహారాజులుగా చెలమణి అయిన వీరిద్దరు.. తాజాగా వీరిద్దరు సీఎంవోలోకి వెళ్లాలంటే.. మాత్రం తప్పని సరిగా పర్మిషన్ ఉండాలనే కండిషన్ పెట్టినట్లు టాక్ అయితే నడుస్తోంది.

ఇక మరో ఐఏఎస్ సార్.. ప్రవీణ్ ప్రకాశ్ గురించి చెప్పుకోవాలంటే మాత్రం ఓ అరాచకమని సాక్షాత్తూ సీఎంవోలోని వారే గుసగుసలాడుకోవడం గమనార్హం. అంతేకాదు ఈ ప్రవీణ్ ప్రకాశ్ లీలలు గురించి కథలు కథలుగా చెప్పుకుంటారంటే.. ఇక ఈ సార్ గారి ఎంతటి ఘనాపాటో ఇట్టే అర్థమవుతోందంటారు. తన పరిధి దాటి లేని అధికారాలు మరి కొని తెచ్చుకొని .. తోటి ఐఏఎస్‌లపై తన పెత్తనం చెలాయించడంలో వీరు సిద్ధహస్తులనే టాక్ నిన్న మొన్నటి వరకు యమ జోరుగా నడిచింది. ఈ సార్ గారి తీరు వల్ల ఐఏఎస్‌లు తీవ్ర మనోవేదనకు గురయ్యారనే చర్చ కూడా నడిచింది. ఈ సార్ గారు చెప్పిందే వేదం.. దానిని అమలు చేయకండే.. మహాపాపం అన్నట్లుగా ఏమాత్రం కసరత్తు లేకుండా శాఖలను విభజిస్తూ..... ఆ క్రమంలో సీనియర్లను ఎడా పెడా బదిలీ చేస్తూ ఈ ప్రవీణ్ ప్రకాష్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర దూమారాన్నే రేపాయంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఈ ప్రవీణ్ ప్రకాశ్ గారి ప్రావీణ్యం కొండవీటి చానతాడంత ఉంటుందని.. అలాగే సహచర ఐఏఎస్‌లతోనేకాదు.. సీనియర్ ఐఏఎస్‌లతో సైతం ఈ ప్రవీణ్ ప్రకాశ్ వ్యవహరించే తీరు అనేక సందర్భాల్లో వివాదాస్పదం అయ్యిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ సార్‌గారి పురాణం అంతా ముఖ్యమంత్రి వైయస్ జగన్ వరకు వెళ్లినా.. ప్రవీణ్ ప్రకాశ్‌ను ఈ సీఎం సార్.. కీప్ ఈట్ అప్ అనే రెంజ్‌లో పరోక్షంగా భుజం చరిచి మరీ ప్రోత్సహించేవారనే చర్చ కూడా దాదాపు ఇటీవల వరకు నడించింది. ఈ ప్రవీణ్ సార్.. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి పోస్ట్‌కు ఇంచార్జ్‌గా ఉంటూ.. ప్రధాన కార్యదర్శికి సంబంధం లేకుండా అన్నీ తానే అయి ఉత్తర్వులు జారీ చేసేవారనే.. ఇలా తనకు ఇంటా బయటా కావాల్సిన పనులు చేసి పెడుతున్న ప్రవీణ్ ప్రకాశ్‌తో పని అయిపోయిందని సీఎం జగన్ భావించారని.. ఆ క్రమంలోనే సదరు సార్.. అధికారాల్లో కూడా కోత విధించారని.. నిధానంగా .. ఆయన్ని అప్రాధాన్య పోస్ట్‌కు బదిలీ చేశారనే టాక్ అయితే వైరల్ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంటే.. తానే పైన అని భావించిన ప్రవీణ్ ప్రకాశ్.. సీఎం జగన్ ప్రోద్భలంతో విర్రవీగి.. చివరకు ఆయనే ఈ.. సార్‌ను ఢిల్లీకి సాగనంపారని సమాచారం. దీంతో జగన్ తాను ఏమిటో.. తన పనులేమిటో చెప్పకనే చెప్పారనే టాక్ అయితే అమరావతిలో జోరుగా నడుస్తోంది. నమ్ముకున్నవారిని వదులుకోబోమని పదే పదే చెప్పుకునే సీఎం జగన్ తీరు పలు సందర్భాల్లో ఇలా బహిర్గతం కావడం పట్ల అల్ ఇండియా సర్వీసెస్ అధికారుల్లో ఓ బయటకు కనబడని ఆందోళన అయితే స్పష్టమవుతోందనే టాక్.. తాజాగా వెలగపూడిలో నడుస్తోంది. సీఎం చెప్పారని ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతే చివరకు అది తమకే చేటు చేస్తుందనే విషయాన్ని ఈ అధికారులు గ్రహించారని తెలుస్తోంది. సీఎం జగన్‌ను పూర్తిగా విశ్వసిస్తే వచ్చే ఫలితం ఏమిటో తెలుసుకోవాలని కొందరు ఉన్నతాధికారులు తాజాగా పేర్కొనడం గమనార్హం. తాజాగా ప్రవీణ్ ప్రకాష్ ఎపిసోడే అందుకు ఉదాహరణ అని వారు గుర్తు చేస్తున్నారు. అయితే ప్రవీణ్ ప్రకాష్ అంశంలో సీఎం జగన్ తీరు పట్ల ఉన్నతాధికార వర్గాల్లో ఎటువంటి సానుభూతి అయితే కనిపించకపోవడం గమనించాలి. ఇంకోవైపు డీజీపీ సవాంగ్ బదిలీ వ్యవహారం మరో రచ్చ అవుతోంది. జగన్ ప్రభుత్వం రాగానే.. డీజీపీగా సవాంగ్‌ను నియమించారు. అధికార పార్టీ కోసం, ప్రభుత్వంలోని పెద్దల ఆదేశాల కోసం... డీజీపీ పోస్టు గౌరవాన్ని తగ్గించే విధంగా సవాంగ్ వ్యవహరించారనే ఆరోపణలు అయితే గట్టిగానే ఉన్నాయి. కేవలం రాజకీయ పక్షాల్లోనే కాదు.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కూడా గౌతమ్ సవాంగ్ తీరుపై తీవ్ర చర్చ నడిచేది. రాష్ట్ర చరిత్రలో ఏ డిజిపి ఇంతలా దిగజారి వ్యవహరించలేదనే విమర్శలు అయితే గట్టిగానే ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడంతోపాటు ఆ పార్టీల నేతలనే కాదు.. కార్యకర్తలను సైతం తీవ్రంగా వేధించడంలో పోలీసు శాఖకు మంచి మార్కులే పడ్డాయి. చాలా మంది పోలీస్ అధికారులకు ఈ తరహా పనితీరు నచ్చకపోయినా... డీజీపీ కార్యాలయ స్థాయి నుంచి వస్తున్న ఒత్తిడితో తప్పేది కాదని ఆ శాఖలోని పలువురు ఉన్నతాధికారులే మథనపడిన సందర్భాలు కొకొల్లలు అని తెలుస్తోంది. ఏమైతేనేం.. ఈ వ్యవహారం రాష్ట్ర పోలీసు శాఖకు మచ్చగా మిగిలిందనే చర్చ అయితే మిగిలింది. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం సవాంగ్ దిగజారి వ్యవహరించారనే విమర్శలు నేటికి అలాగే ఉన్నాయి. అయితే ఇంత చేసినా గౌతమ్ సవాంగ్‌ను కూడా సీఎం జగన్ నమ్మలేదంటే పరిస్థితి ఏమిటనే చర్చ అయితే పోలీస్ శాఖలో నడుస్తోంది. మరో ఏడాది సర్వీస్ ఉన్న సవాంగ్‌ను బదిలీ చేసి.. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వక పోవడంపై పెద్ద దుమారమే నడుస్తోంది. డీజీపీగా పనిచేసిన వ్యక్తిని జిఎడిలో రిపోర్ట్ చెయ్యాలంటూ ఆదేశాలు జారీ చేయడం పట్ల పోలీస్ శాఖలో ఓ విధమైన ఆందోళన నెలకొంది. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో మార్పు తప్పదనుకున్నప్పుడు.. వారిని అదే స్థాయిలో ఉండే వేరో స్థానానికి బదిలీ చేస్తారు. అయితే ప్రభుత్వం మాత్రం కనీసం పోస్టింగ్ ఎక్కడో కూడా చెప్పకుండా బదిలీ చేస్తూ ఉత్వర్వులు జారీ చేసిందీ జగన్ ప్రభుత్వం. ప్రవీణ్ ప్రకాష్ బదిలీతో చర్చకు తెరలేపిన సిఎం జగన్.. సవాంగ్‌పై వేటుతో అందరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్... ఉన్నతాధికారులను అన్నా అన్నా అని పిలిచేవారని...దానిని ఆసరాగా చేసుకుని.. ఉన్నతాధికారులు మాత్రం ఓ రేంజ్‌లో చెలరేగిపోవడమే కాకుండా.. దీన్ని గొప్పగా ప్రచారం చేసుకున్నారని... కానీ తాజా పరిణామాలతో వారంతా షాక్‌లో ఉన్నారని సమాచారం. దీంతో సీఎం జగన్ మాట వేరు... ఆయన చేతలు వేరని సదరు ఉన్నతాధికారులు చర్చకు తెర తీశారు. ఏది ఏమైనా జగనన్నా అని పిలిస్తే ఇక అంతేనన్న విషయం ఉన్నతాధికారులకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోందనే చర్చ అయితే తెలుగు రాష్ట్రాల్లో గట్టిగానే వైరల్ అవుతోంది.

## మిలాన్ నావికా విన్యాసాలు ప్రారంభం

విశాఖపట్నం విశాఖ తీరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. మిలాన్-2022 పేరుతో అంతర్జాతీయ నావికా విన్యాసాలకు విశాఖ వేదిక కానుంది. 1971లో పాకిస్తాన్లోని కరాచీ పోర్టుపై దాడి చేసి విజయపతాకం ఎగరేసిన గుర్తుగా ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ నెల 21న ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూతో స్టార్ట్ అయ్యి 25 నుంచి మార్చి 4వ తేదీ వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి. కరోనా ప్రభావంతో గత కొన్నేళ్లుగా నేవీ విన్యాసాలకు దూరమైన విశాఖ ప్రజలకు ఫ్లీట్ రివ్యూ అదిరిపోయే ఆతిద్యం ఇవ్వనుంది. అందుకు తగ్గట్టుగా జరుగుతున్న ఏర్పాట్లుతో ఇప్పటికే సాగర తీరం సరికొత్త శోభను సంతరించుకుంది. ఫ్లీట్ రివ్యూ సందర్భంగా నేవీ సిబ్బంది రిహార్సల్స్ తో అదరగొట్టారు. విశాఖ సాగరతీరం యుద్ధ భూమిని తలపించేలా విన్యాసాలు చేసి అబ్బురపరిచారు. యుద్ధ సమయంలో శత్రువులను పరుగులు పెటించే తీరును నేవిక దళ సిబ్బంది ప్రత్యక్షంగా చేసి చూపించారు. సముద్రంలో శత్రువులపై బాంబులు వేయడం, వాటిని ధీటుగా ఎదుర్కోవడం లాంటి విన్యాసాలు చేసి ఆకట్టుకున్నారు. యుద్ధనౌక నుంచి జెమినీ బోట్లపై తీరానికి చేరడం, శత్రు స్థావరాలపై కాల్పులు జరపడం వంటిని నేవీ సిబ్బంది ప్రాక్టీసు చేశారు. రిహార్సల్స్ రూపంలో ముందిగా ప్రజలకు కళ్ళ ముందు నిలిచాయి. ఆకాశంలో పారా గ్లైడర్లు చక్కర్లు, సురక్షితంగా తీరంలో దిగడం వంటివి నిర్వ హించారు. యుద్ధనౌకలపై వుండే హెలికాప్టర్లు నీలాకాశంలో దూసుకుపోతూ అందరి దృష్టిని ఆకర్షించాయి. జెమినీ బోట్లలో దూసు కొచ్చిన నౌకాదళం విన్యాసాలు సందర్శకులను కట్టుకున్నాయి. కళ్లు చెదిరే విన్యాసాలతో కదన రంగాన్ని తలపించే వాతావరణంతో ఆర్కే బీచ్ దద్దరిల్లింది. ఈ రిహార్సల్స్ ను చూసేందుకు భారీగా ప్రజలు తరలిరావడంతో సందడిగా మారింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజనలో అన్యాయం జరిగింది

**- ఎంపీ మార్గాని భరత్**

రాజమహేంద్రవరం ఆంధ్ర ప్రదేశ్ కు రావలసిన హోదా మరియు కొత్త బడ్జెట్ అంశాలపై రాజమహేంద్రవరం ఎంపీ, వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పాత్రికేయుల సమావేశం తీవ్రంగా విమర్శించారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు కుట్ర పూరితంగా మహిళలకు రక్షణ లేదని ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. సికింద్రాబాద్.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఓల్డ్ బోయిన్పల్లి లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు చీరలు దుస్తుల పంపిణీ చేశారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు

# బంగారం తాకట్టులో ఏపీ టాప్

విజయవాడ, ఫిబ్రవరి 17, ( పైసా పైసా కూడబెట్టుకుని.. రకరకాల డిజైన్లతో నగలు కొంటారు. మరి అంత ఆశతో కొన్న బంగారాన్ని ఎందుకు కుదువ పెడుతున్నారు? బతుకు బండి దొల్లడం లేదా? ఖర్చులు ఎక్కువైపోయాయా? లేదంటే ఉపాధి, ఆదాయ మార్గాలు తగ్గాయా? కరోనా అటాక్ చేసిన ఈ రెండేళ్లలోనే గోల్డ్ బాక్స్‌లతో ఎందుకు బ్యాంకులు, ప్రైవేట్ కంపెనీల చుట్టూ తిరుగుతున్నారు? ప్రస్తుత పరిణామాలపై ఆర్థిక నిపుణులు ఏమంటున్నారో ఓ సారి చూడండి. ప్రపంచంలోనే మన దేశ మహిళలకు బంగారంపై మక్కువ ఎక్కువ. దేశంలో కనీసం గ్రాము బంగారమైనా ఉండని ఇళ్లు ఉండదు. దేశంలో బంగారం రేట్లు అమాంతం పెరుగుతూనే ఉన్నా.. అమ్మకాల్లో జోష్ మాత్రం తగ్గదు. ఇండియాలో 2020తో పోల్చుకుంటే 2021లో గోల్డ్‌కు 78.6శాతం డిమాండ్ పెరిగింది. 2020లో 446 టన్నుల బంగారం కొంటే.. 2021లో 797.3 టన్నుల గోల్డ్ అమ్ముడుపోయింది. మరోవైపు అమ్మకాలు ఏ రేంజ్‌లో అయితే పెరిగాయో.. తాకట్టు లిస్టు కూడా అదే రేంజ్‌లో పెరిగింది. ఇండియాలో రూ. 6 లక్షల కోట్ల బంగారు లోన్లు ఉన్నాయి. వాటిల్లో 75 శాతం.. అంటే రూ. 4 లక్షల కోట్ల లోన్లు ఫైనాన్స్ కంపెనీలు ఇచ్చాయి. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల్లో మరో రూ. 2 లక్షల కోట్ల బంగారు రుణాలు లిస్టింగ్ అయ్యాయి. 2021 -22 ఫైనాన్సియల్ ఇయర్ ముగిసేలోపు.. రూ. 8 లక్షల కోట్లకు పసిడి తాకట్టు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2021 మార్చి 31 నాటికి ఒక్క ఎస్బీఐలోనే 26 లక్షల మంది గోల్డ్ లోన్ కస్టమర్లు ఉన్నారు. స్టేట్ బ్యాంకులో ఒక్క ఏడాదిలోనే గోల్డ్ లోన్స్ భారీగా పెరిగాయి. 2020 లో రూ. 27,223 కోట్లు ఉంటే.. జులై 2021 నాటికి రూ. 62,412 కోట్ల గోల్డ్ రుణాలు ఇచ్చారు. అంటే ఒక్క ఏడాదిలోనే 338 శాతం గోల్డ్ లోన్స్ హైక్ అయ్యాయి. జనవరి 2020 నాటికి కమర్షియల్ బ్యాంకుల్లో గోల్డ్ లోన్ సైజు రూ. 29,355 కోట్లుంటే.. రెండేళ్లలోనే రెండున్నర రెట్లు పెరిగి రూ. 70,871 కోట్లకు చేరుకున్నాయి. దేశంలో ఓ అతిపెద్ద గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీలో రూ. 39,096 కోట్ల నుంచి రూ. 61,696 కోట్లకు గోల్డ్ లోన్స్ లిస్ట్ అయినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లెక్కలు చెప్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే.. పర్సనల్ లోన్స్, ప్రాపర్టీ లోన్స్, వెహికల్ లోన్స్ తీసుకునే వాళ్లు ఏమయ్యారో గానీ.. గోల్డ్ లోన్స్ కోసం మాత్రం పబ్లిక్ క్యూ కడుతున్నారు. ఏపీలో ఈ లెక్క కాస్త ఎక్కువగానే ఉంది. దేశంలో గోల్డ్ లోన్లు తీసుకున్న వాళ్లలో కేరళ టాప్‌లో ఉంటే.. ఏపీ థర్డ్ ప్లేస్‌లో ఉంది. ఇక తెలంగాణ 9వ స్థానంలో ఉంది. దేశంలో మొత్తం బంగారం తాకట్టులో ఒక్క ఏపీ నుంచి 10శాతం తనఖా పెట్టారు. అదే తెలంగాణలో చూసుకుంటే.. 3 శాతం. ఇక తెలంగాణ మొత్తం ఆస్తుల్లో 17 శాతం గోల్డ్ ఉంటే.. ఏపీలో 24 శాతం ఉంది. అయితే, అలంకరణ కోసం కొనేవారు కొందరైతే.. ఆదాయం మరికొందరి ఆలోచన. ఇక మన మగువలకు బంగారం అంటే ఎక్కడలేని సెంటిమెంట్. మెడలో బంగారం లేకపోతే.. గొంతులో ప్రాణం లేనంత ఫీలింగ్ కొందరిది. ఇన్వెస్ట్‌మెంట్ కోసం కొనే వాళ్లను పక్కనబెడితే.. మధ్య తరగతి వారందరూ అలంకారం కోసమే నగలు కొంటారు. ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టి నగలు కొంటారు. ఎంతో కష్టం వస్తే తప్పిచ్చి.. నగలు అమ్మడం, తాకట్టు పెట్టడం లాంటివి చేయరు. ఎప్పుడైతే దేశంలోకి కరోనా ఎంటరైందో.. ప్రతి కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ఆదాయం తగ్గి కొందరు ఇబ్బంది పడితే.. ఆస్పత్రుల ఖర్చు ఎక్కువై మరికొందరు చిక్కుల్లో పడ్డారు. కరోనా ట్రీట్‌మెంట్ల కోసం కోట్లాది కుటుంబాలు లక్షలాది రూపాయల బిల్లులు కట్టాల్సి వచ్చింది. ఉపాధి కోల్పోయి.. ఉద్యోగం పోగొట్టుకుని లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చిన్న చిన్న ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారిపై కరోనా ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఆదాయ మార్గాలు లేక దాచుకున్న బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకుని ఆ సొమ్ముతో బతుకు బండి లాగించిన కుటుంబాలు వీధి వీధిలో కనిపిస్తున్నాయి. బంగారంపై తక్కువ వడ్డీతో రుణాలు రావడం.. ఈజీగా ప్రాసెస్ చేయడం వంటివి గోల్డ్ లోన్ వైపు సామాన్యులు అట్రాక్ట్ కావడానికి ప్రధాన కారణం. అగ్రికల్చర్, ప్రాపర్టీ లోన్లు అయితే.. ష్యూరిటీ చూపించాల్సి ఉంటుంది. సవాలక్ష ప్రాసెస్ ఉంటుంది. అదే గోల్డ్ లోన్స్ అయితే.. క్షణాల్లో ప్రాసెస్ అవుతాయి. ఆ గోల్డ్ మనదే అనే ప్రూఫ్ చూపించగలిగితే చాలు.. గంటల్లో డబ్బు అకౌంట్‌లో పడిపోద్ది. పైగా తులం బంగారానికి 33వేల వరకూ లోన్ పొందొచ్చు. ఏపీలో గోల్డ్ లోన్స్ ఎక్కువగా తీసుకోవడానికీ చాలా రీజన్స్ ఉన్నాయి. తెలంగాణతో పోల్చితే ఏపీలో కరోనా కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. వాళ్లలో చాలామంది వైద్యం కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. ఆ అప్పులు తీరాలంటే.. బంగారం తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఇంకోవైపు వ్యవసాయ అవసరాలు.. పెట్టుబడులకు డబ్బు అవసరం కావడంతో బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల చుట్టూ పరుగులు పెడుతున్నారు. కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు ఏమో గానీ.. లోన్ తీసుకునే కస్టమర్లకు ఎదురొచ్చే ప్రైవేట్ కంపెనీలు కోకొల్లలు. మా కంపెనీలో వడ్డీ తక్కువ. జీరో ప్రాసెసింగ్ ఫీజుతో లోన్ ఇస్తాం. తరుగు తక్కువ ఇస్తాం అంటూ ఊదరగొట్టి.. బంగారాన్ని రాబట్టుకుంటారు. తీరా ఆర్థిక పరిస్థితి తారుమారై.. ఆ లోన్ సరైన టైమ్‌లో కట్టకపోతే.. ఇక టార్చర్ షురూ. నెల రోజుల్లోనే బంగారాన్ని వేలం వేస్తారు. ఇలాంటి బాధితులు తెలుగు రాష్ట్రాల్లో లెక్కకు మించి ఉన్నారు. తాహతుకు మించి అప్పులు చేసి బంగారం కొనే వాళ్లు కొందరైతే.. అప్పులు తీర్చుకోవడం కోసం బంగారం కుదువ పెట్టే వాళ్లు మరికొందరు. మొత్తంగా కారణం ఏదైనా గోల్డ్ షాపు నుంచి నేరుగా బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల చేతుల్లోకి గోల్డ్ వెళ్లిపోతోంది.

## విజయవాడ ఆంధ్ర లయోాల కాలేజి బుర్ఖా వివాదం

విజయవాడ విజయవాడ ఆంధ్ర లయోల కాలేజిలో గురువారం బుర్ఖా వివాదం చెలరేగింది. బుర్కా వేసుకొచ్చిన విద్యార్దినులను కాలేజీ యాజమాన్యం కాలేజీ లోకి అనుమతించలేదు. అయితే విద్యార్దులు మాత్రం తాము ఫస్ట్ ఇయిర్ నుండి తాము బుర్కాలోనే కాలేజి వెళ్తున్నామమని అన్నారు. మా కాలేజి ఐడీ కార్డులో కూడా తాము బుర్కాతోనే ఫోటో దిగామని అన్నారు. విషమం తెలిసి కాలేజీ వద్దకు ముస్లిం పెద్దలు చేరుకున్నారు. ఎప్పుడు లేనిది ఇప్పుడు ఎందుకు ఆపుతున్నారంటూ విద్యార్ధులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలిసిన విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ప్రిన్సిపాల్ తో డైరెక్ట్ గా మాట్లాటారు. ప్రిన్సిపాల్ క్షమాపణ చెప్పినట్లు సమాచారం. చివరకు విద్యార్దినిలను కాలేజీలో అనుమతించారు. దాంతో వివాదం సద్దుమణిగింది.

## కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం, శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కల్యాణ మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## సినిమా టిక్కెట్ల పై వారంలోగా నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 18,ఏపీలో సినిమా టిక్కెట్ల రేట్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ.. ఇవాళ నిర్వహించిన కీలక భేటీ ముగిసింది. వారం రోజుల్లో.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం ప్రభుత్వం నుంచి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు తెలుగు ఫిలించాంబర్స్ ఆఫ్ కామర్స్ సభ్యులు. గతంలో పెట్టిన ప్రతిపాదనల్నే.. కమిటీ ముందు ఉంచామనీ? అన్నీ చర్చించి కమిటీ నివేదిక ఇచ్చాక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సినిమా పెద్దలు, సీఎం భేటీ సందర్భంగా మాట్లాడిన విషయాలు కూడా ఇవాళ భేటీలో చర్చకు వచ్చినట్టు? చాంబర్ సభ్యులు తెలిపారు. అటు ఆడియన్స్, ఇటు ఇండస్ట్రీకి మంచి జరిగేలా? అతిత్వరలోనే ప్రభుత్వం నుంచి నిర్ణయం ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్?లో సినిమా టికెట్స్ ధరల అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సినీ ప్రముఖులకు.. ప్రభుత్వ అధికారులకు మధ్య చర్చలు జరిగాయి. తాజాగా ఇవాళ మరోసారి సినిమా టికెట్స్ ధరలపై భేటీ జరిగింది. ఇందులో సినిమా టికెట్స్ ధరలపై తుది నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు

## ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

జమ్మికుంట తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఅర్ 68 వ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ శాఖ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా తెరాస కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని కొనియాడారు.. ముఖ్యమంత్రి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# ఇద్దరూ టీచర్లపై సస్పెన్షన్

విజయనగరం, ఫిబ్రవరి 17, ఏపీలోని విజయనగరం ఏజెన్సీలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు ఉపాధ్యాయులు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఈ దారుణ ఘటన గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసు ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. దీనిపై ప్రభుత్వం సీరియస్ అయింది. బాలేసు ప్రాథమిక పాఠశాల ఘటనలో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థుల పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు స్వామినాయుడు, ఉపాధ్యాయుడు సూర్యనారాయణపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తక్షణమే విధులనుంచి తప్పించి విచారణ జరపాలని ఆదేశించారు. విచారణ తరువాత క్రిమినల్ కేసు కూడా నమోదు చేయాలని మంత్రి సురేష్ సూచించారు. కాగా? ఈ ఘటనపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో బుధవారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇద్దరు ఉపాధ్యాయులను కలెక్టర్ సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలకు ఆదేశించారు. ఇద్దరు కీచక ఉపాధ్యాయులు చిన్నారుల శరీరాన్ని తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించారు. అయితే.. బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానికులు అధికారులకు చేశారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. తీవ్రంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఇద్దరిని సస్పెండ్ చేశారు. అనంతరం వారిద్దరిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. కాగా.. ఈ ఘటన ఏపీలో కలకలం రేపింది.

## వై ఎస్ ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా ట్రాక్టర్లు మంజూరు

**లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి**


**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

కౌతాళం అర్హులైన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు లబ్ధి పొందేలా అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాపురం గ్రామంలో ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు గురునాథ్ రెడ్డి వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద మంజూరు అయిన రైతు గ్రూపు సబ్సిడీపై ట్రాక్టర్లు రైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో రాణించాలని రైతులకు పంట నష్టపరిహారం రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని రైతులు రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజల ,రైతుల పక్షపాతి గా నిరూపించుకున్నారు అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో, వైసీపీ నాయకులు గురునాథ్ రెడ్డి, ఏవో శేషాద్రి వ్యవసాయ సిబ్బంది పాండురంగ రెడ్డి, అయ్యప్ప,రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు 9 కోట్ల విరాళం

తిరుమల, ఫిబ్రవరి 17, తిరుమల శ్రీవెంకటేశ్వరుడికి భారీ విరాళం అందించారు ఓ భక్తురాలు. దాదాపు రూ. 9.20 కోట్ల విలువైన నగదు, ఆస్తిని స్వామివారికి విరాళంగా ఇచ్చారు. చెన్నైలోని మైలాపూర్?కు చెందిన రేవతి విశ్వనాథం అనే మహిళ.. ఆమె సోదరి డాక్టర్ పర్వతం



కన్నుమూయడంతో ఆమె జ్ఞాపకార్థం సోదరి ఆస్తిని టీటీడీకి విరాళంగా ఇచ్చింది. ఇందులో రూ. 3 కోట్ల 20 లక్షల రూపాయల నగదు కాగా.. రూ. 6 కోట్లు రూపాయల విలువైన రెండు ఇళ్లు ఉన్నాయి. ఈ మొత్తం విరాళాన్ని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలోని టీటీడీ బోర్డ్ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి రేవతి విశ్వనాథం అందచేశారు. భక్తురాలు ఇచ్చిన విరాళంలో రూ. 3 కోట్ల 20 లక్షల నగదును చిన్న పిల్లల ఆసుపత్రికి వినియోగించనున్నారు. ఇదిలా ఉంటే.. తిరుమల శ్రీవారి ఉదయాస్తమాన సేవా టికెట్లు అందుబాటులోకి తీసుకువచ్చింది టీటీడీ. చిన్నపిల్లల సూ?పర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం విరాళాలను స్వీకరించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ టికెట్లను బుధవారం ఉదయం ఆన్?లైన్?లోఅందుబాటులో ఉంచింది. బుధవారం ఉదయం స్వామివారి ఉదయాస్తమాన సేవ టికెట్స్ బుకింగ్ డోనేషన్ విండోను టీటీడీ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ టికెట్ల విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును తిరుపతిలో చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం ఉపయోగించనున్నారు. అలాగే టీటీడీకి విరాళాలు అందించాలనుకున్న భక్తులు వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు.

## విద్యుత్ సమస్య పరిష్కార వేదిక



డోన్ ఫిబ్రవరి 17,( విభారె) డోన్ మరియు డోన్ మండలం చిన్న మల్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్ నందు విద్యుత్ పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది,స్థానిక డోన్ మండలం చిన్న మల్కాపురం నందు గురువారం విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించారు,రైతులు పొలాల కు అగ్రికల్చర్ లైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు,డోన్ పట్టణం నందు ఎటువంటి ఫిర్యాదులు అందలేదు చిన్న మల్కాపురం సబ్ స్టేషన్ నందు చిన్న మల్కాపురం మరియు వలసల గ్రామ రైతులు మా పొలాలకు అగ్రికల్చర్ లైన్ వేయవలసిందిగా కోరారు కరెంటు లైన్ వచ్చినచో మా పొలలో బోర్లు వేసుకుంటామని తెలియజేశారు. అలాగే ఇండస్ట్రీస్ ఓనర్ ప్రతినెల రెండవ శనివారం జరిగే సబ్ స్టేషన్ మెయింటినెన్స్ ను రెండో ఆదివారం చేయవలసిందిగా కోరారు. ఏ ఈ నాగేశ్వర రెడ్డి గారు స్పందిస్తూ రైతులు మరియు ఇండస్ట్రీస్ ఓనర్స్ అడిగిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం లైన్మేన్ వెంకట్రాముడు, సబ్ స్టేషన్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## జాతీయరహదారి భూమిపూజలో బిజెపినాయకులు

కర్నూల్ ఫిబ్రవరి 17,( విభారె) .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ 21,559 కోట్ల విలువైన 1380(ఇందులో కర్నూలు జిల్లా మీదుగా) కిలోమీటర్ల జాతీయ రహదారుల



ప్రాజెక్టులకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ విజయవాడ నుండి భూమిపూజ ప్రారంభోత్సవం చేయనున్నారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కర్నూలురూరల్ మండలంలోని గార్గేయపురం గ్రామం వద్ద జాతీయ రహదారి యన్ హెచ్ నెంబర్: 340 సి భూమిపూజ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోలాంకిరామస్వామి ఎపి యువ మోర్చ రాష్ట్ర ప్రధనకార్యదర్శి బైరెడ్డి శబరి డాక్టర్ కొట్టేచెన్నయ్య దినేష్ రెడ్డి బైరెడ్డి శంకర్ రెడ్డి నవిన్ రెడ్డి కందుకూరి సూర్యకుమార్ ప్రేమ్ కుమార్ కాలింగినరసింహవర్మ అంబలి కాశీవిశ్వనాథ్ చిలకలరాఘవేంద్ర రామాంజనేయులు అనంతరం కేతవరం సర్కిల్ నందు విజయవాడలో జరిగే కేంద్రమంత్రి శ్రీనితిన్ గడ్కరీ కార్యక్రమాన్ని ఒఇఆ ుఎ ద్వారా అందరు వీక్షించే విధంగా ఏర్పాటు చేసిన ఈకార్యక్రమములో బిజెపి వేల్పులగోపాల్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ పద్మావతి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

### సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నందు వినతి



. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 17,( విభారె) పట్టణంలో మచాని గంగప్ప ప్రభుత్వ వైద్యశాలయందు డాక్టర్ పద్మావతి గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సక్రమంగా వైద్యం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని స్త్రీలకు రక్తం సరిగా లేదని ఉమ్మినీరు లేదని ఆపరేషన్ చేసిన కుట్టు నిలబడమని గర్భ సంచి పాడైన డెలివరీకి వచ్చిన వారితో మాట్లాడడం సరికాదని సిపిఐ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ జ్యోతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి తిమ్మగురుడు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యన్న మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి గర్భిణీ స్త్రీకి వైద్యం అందాలి డెలివరీ నార్మల్ అయినా సిజేరియన్ అయినా వైద్యశాలలోనే జరగాలి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో వేలకు వేలు డబ్బులు చెల్లించలేక వైద్యశాలకు వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాల కు అదనంగా ఒక డైరెక్టర్ ను నియమించాలి 24 గంటలు వైద్య సేవలు అందించాలి స్కానింగ్ నెలకు రెండు సార్లు నిర్వహించాలి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ కర్నూలు జీ జి హెచ్ కు రెఫర్ చేయడం మానాలి వైద్యశాలయందు ప్రతి ఒక్కరికీ వైద్యం అందింత వరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కె సి జబ్బర్, బాలరాజు, ఎసురాజు, సమీ ఉల్ల ,కాజా ,ఇస్మాయిల్ ,సోహైల్ ముదస్సిర్, సమీర్, చిన్న ,నూరు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ నాయకులు ప్రజల బాగోగుల కోసం ఆలోచించాలి



నంద్యాల ఫిబ్రవరి 17,( విభారె) :- గడివేముల , పాణ్యం మండలాలను నంద్యాల జిల్లాలో కలపాలని కోరుతూ విద్యార్థుల ఆత్మగౌరవ ర్యాలీ.నంద్యాల జిల్లాలోనే కలపాలని గర్జించిన విద్యార్థులు.త్వరలో గడివేముల వేదికగా భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టుతామని తెలిపారు. .నంద్యాల జిల్లాలో రెండు మండలాలను కలిపేంత వరకు పోరాటం సాగిస్తాం అన్నారు. దేనికి తగ్గేదేలే అన్నారు. గడివేముల , పాణ్యం మండలాలను నంద్యాల జిల్లాలోనే కలిపి ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం నాడు గడివేములలో విద్యార్థి ,యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి ఆత్మగౌరవ ర్యాలీ పేరుతో భారీ ర్యాలీని కొత్త బస్టాండు మీదుగా నిర్వహించి , అక్కడ నిరసన తెలియజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ నాగమణి కి విద్యార్థులు , నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు , బీసీ - ఎస్సీ - ఎస్టీ - మైనారిటీ విద్యార్థి , యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెరుగు శివకృష్ణ యాదవ్ , ఆర్వీఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ప్రతాప్ , రియాజ్ లు మాట్లాడుతూ ఇప్పటికే పాణ్యం , గడివేముల ప్రజలందరూ కర్నూలు జిల్లాలో చేర్చడంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారనీ , సొంతింటిగా నంద్యాల జిల్లాను ప్రజలు స్వాగతిస్తుంటే , ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా ఏకపక్ష నిర్ణయంతో కర్నూలు జిల్లాలో కలపాలనుకోవడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా గడివేముల ప్రజలు మేల్కొని జరిగే నష్టాన్ని తెలుసుకొని , మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో గ్రామ సర్పంచుతో కర్నూలు జిల్లా వద్దు - నంద్యాల జిల్లాలోనే మా మండలాలను కలపాలని ఏకగ్రీవంగా తీర్మాణాలు చేసి కలెక్టర్ కు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ , మరళీ , ప్రసాదు , చంద్ర , జగదీష్ , వేణు , విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉదయగిరి రోడ్డు ను జాతీయ రహదారికి అనుసంధానం చేస్తాం ఎమ్మెల్యే

కావలి.రూరల్ఫిబ్రవరి 17,( విభారె)ఉదయగిరి రోడ్డు ను జాతీయ రహదారి కి అనుసంధానం చేస్తామని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలో ట్రంక్ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల పనుల ఏర్పాటుకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులతో కావలి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంటుందని చెప్పారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి..

### .ఎంపీటీసీ రాందాస్ నాయక్

### ఎంపీటీసీ కు సమాచారం ఇవ్వని అధికారులు

తుగ్గలి: ఫిబ్రవరి 17,( విభారె) ప్రోటోకాల్ పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పరపల్లి ఎంపీటీసీ రాందాస్ నాయక్ తెలియజేశారు. తుగ్గలి మండల పరిధిలోని గల బాటతాండ గ్రామంలో బుధవారం రోజున అధికారులు ఏర్పాటు చేసిన ఏపీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎస్టి కార్పొరేషన్ మెంబర్ కుంభా రవిబాబు మరియు వర్త శంకర్ నాయక్ లు బాటతాండ గ్రామంలో ముఖాముఖి కార్యక్రమం హాజరుకావడం జరిగింది. కానీ అదే



గ్రామం పంచాయతీలో ఉండి ప్రజల చేత ఎన్నిక కాబడిన ఎంపీటీసీ కు సమాచారం ఇవ్వకుండా అధికారులు ఎంపిటిసి ను అవమాన పరిచారని ఆయన తెలియజేశారు. ఒక ఎస్టి ఎంపిటిసి కు తన గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ వస్తే కూడా సమాచారం ఇవ్వకుండా అవమానపరచడం చాలా విచారించదగ్గ విషయమని ఆయన తెలియజేశారు. ఈ విషయంపై న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని,ఈ విషయంపై ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ కు మరియు జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తానని ఆయన తెలియజేశారు. ప్రోటోకాల్ పాటించకుండా ఎస్టి ఎంపీటీసీ పై నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేద బోయ కుటుంబం పై దాడి మానవత్వానికి మాయని మచ్చ...

### రాష్ట్ర వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూరన్న వాల్మీకి

తుగ్గలి:ఫిబ్రవరి 17,( విభారె) అనంతపురం జిల్లా పొట్లూరు మండలం బాలాపురం గ్రామానికి చెందిన సాకె పెద్దయ్య మరియు వారి కూతుర్లపై అగ్రవర్ణాల వారు జరిపిన అమానుష భౌతిక దాడి మానవత్వానికి మాయని మచ్చ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.సూరన్న వాల్మీకి తెలియజేశారు. గ్రామంలో జరిగిన సంఘటన పై సంబంధిత పోలీస్ అధికారులు న్యాయం చేయకుండా అగ్రవర్ణాల వారికి కొమ్ముకాస్తున్నారని,న్యాయం చేయాల్సిన అధికారులే ఏకపక్షంగా ఓ వర్గానికి మద్దతుగా ఉంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమని సూరన్న తెలియజేశారు. ఈ సంఘటనకు సంబంధించి అనంతపురం జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఒక డి.ఎస్.పి అధికారిని నియమించి జరిగిన సంఘటన పై సమగ్ర విచారణ జరిపి,ఆ పేద బోయ కుటుంబానికి తగు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి యువసేన తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలియజేశారు. బోయ పేద కుటుంబానికి న్యాయం చేయలేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలు ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. బాలాపురం గ్రామంలో జరిగిన సంఘటనకు సంబంధించి అనంతపురం జిల్లా కలెక్టర్,రాష్ట్ర మహిళా కమిషన్ కూడా స్పందించి బాధితులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూరన్న వాల్మీకి తెలియజేశారు.

# కుర్ర భామలకే సీనియర్ హీరోల ఓటు..!



సినిమా ఏదైనా సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్లను ఎంపిక చేయడం అంత తేలికైన విషయం కాదు. మిగతావన్నీ ఎంత పక్కాగా కుదిరినా హీరోయిన్ ని ఫైనలైజ్ చేసే విషయంలో మాత్రం దర్శకనిర్మాతలకు తలప్రాణం తోక్కొస్తుంది. ఎందుకంటే హీరోల వయసుకు తగిన కథానాయికను ఎంపిక చేయకపోతే.. స్క్రీన్ మీద ఆ జంటను చూడటానికి ప్రేక్షకుడికి ఎబ్బెట్టుగా ఉంటుంది. అందులోనూ వారి మధ్య రొమాంటిక్ సీన్స్ ఉంటే అంతే సంగతులు. ఇక టాలీవుడ్ సీనియర్ హీరోలు నటించిన కొన్ని సినిమాల్లో ఆయన పక్కన హీరోయిన్ కూతురిలా ఉందని కామెంట్స్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అందుకే జోడీని సెలెక్ట్ చేసేప్పుడు ఫిలిం మేకర్స్ జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. అయినప్పటికీ మన సీనియర్ హీరోల సినిమాలను ఒక్కసారి గమనిస్తే.. అందరూ హాట్ గా ఉండే కుర్ర భామలకే మొగ్గు చూపుతున్నారని అర్థం అవుతుంది. ఇటీవల బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకున్న 'అఖండ' చిత్రంలో హీరోయిన్ గా నటించిన ప్రగ్యా జైస్వాల్ కు నందమూరి బాలకృష్ణకు మధ్య వయసులో ఎంత వత్యాసం ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అంతకముందు కూడా బాలయ్య తన సినిమాలో బక్కపలచగా ఉండే హీరోయిన్లను ఎంపిక చేసుకుంటూ వచ్చారు. త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న బాలకృష్ణ - గోపీచంద్ మలినేని సినిమాలో శృతి హాసన్ ను హీరోయిన్ గా ఎంచుకున్న సంగతి తెలిసిందే.'సైరా నరసింహారెడ్డి' లో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా నటించిన మిల్కీ బ్యూటీ తమన్నానే.. ఇప్పుడు 'భోళా శంకర్' సినిమాలో హీరోయిన్ గా తీసుకున్నారు. 'ఖైదీ నెం. 150' చిత్రంలో ఆడిపాడిన చందమామ కాజల్ అగర్వాల్.. 'ఆచార్య' సినిమాలో చిరు సరసన హీరోయిన్ గా నటించింది. ఈ క్రమంలో రాబోతున్న 'గాడ్ ఫాదర్' 'మెగా154' లతో పాటుగా వెంకీ కుడుముల సినిమాలో హీరోయిన్లుగా చిరంజీవి ఎవరికి ఓటేస్తారనేది ఆసక్తికరంగా మారింది.'మన్మథుడు 2' సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ ని హీరోయిన్ గా పెట్టుకున్న అక్కినేని నాగార్జున.. గత రెండు సినిమాల్లో తన ఏజ్ కు తగిన సీనియర్ హీరోయిన్ లనే తీసుకున్నారు. త్వరలో రాబోయే 'ఘోస్ట్' సినిమాలో నాగ్ తో సోనాల్ చౌహన్ జతకట్టనుంది. 'దృశ్యం 2' 'నారప్ప' సినిమాల్లో తనకు సరైన జోడీని ఎంపిక చేసుకున్న విక్టరీ వెంకటేష్.. ఇప్పుడు 'ఎఫ్ 3' చిత్రంలో తమన్నా భాటియాతో కలిసి నటిస్తున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ నటిస్తున్న 'శేఖర్' సినిమాలో యంగ్ బ్యూటీ ముస్కాన్ హీరోయిన్ గా చేస్తోంది.సీనియర్ హీరో రవితేజ మొదటి నుంచీ హాట్ గా యంగ్ హీరోయిన్లనే సెలెక్ట్ చేసుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం థియేటర్లలో నడుస్తున్న 'ఖిలాడీ' సినిమాలో డింపుల్ హయాతి మరియు మీనాక్షి చౌదరి వంటి ఇద్దరు ముద్దుగుమ్మలతో మాస్ మహారాజా రొమాన్స్ చేసారు. వారితో లిప్ లాక్ కూడా చేసి ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు 'ధమాకా' సినిమాలూ 'పెళ్లి సందఆ' ఫేమ్ శ్రీలీల ను కథానాయికగా ఎంపిక చేసారు. అలానే 'రావణాసుర' సినిమాలో అను ఇమ్మాన్యుయేల్ - ఫరియా అబ్దుల్లా - మెగా ఆకాష్ - దక్షనాగార్కర్ - పూజిత పొన్నాడ వంటి అయిదుగురు హీరోయిన్లతో రవితేజ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు.ఇలా సీనియర్ హీరోలందరూ తన ఇమేజ్ కి తగ్గట్టు మంచి స్క్రిప్ట్ ఎంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే.. తమతో జోడీ కట్టడానికి మాత్రం గ్లామరస్ యంగ్ హీరోయిన్స్ ని తీసుకుంటున్నారు. వెండి తెర మీద అందంగా కనిపించిన ఆడిపాడటం వరకు ఓకే కానీ.. మరీ లిప్ లాక్ సీన్స్ - ఇంటిమేట్ సన్నివేశాలు ఉంటేనే జనాలు చూడటం కష్టమవుతుంది.

# సడెన్ గా డేట్ చెప్పి షాకిచ్చిన భీమ్లా నాయక్

సడెన్ గా డేట్ ప్రకటించి షాకిచ్చాడు భీమ్లా నాయక్. తాను ఏం చేసినా అది సంథింగ్ స్పెషల్ గానే ఉంటుందని నిరూపించాడు. ఈ క్షణం వరకూ అసలు భీమ్లా నాయక్ చిత్రం ఫిబ్రవరిలో రిలీజ్ కావడం లేదనే అంతా అనుకున్నారు. దీనిపై మీడియాలో రకరకాల కథనాలు వైరల్ అయ్యాయి. కానీ ఇంతలోనే పవర్ స్టార్ షాకిచ్చాడు. తాను రేసులో వెనక్కి తగ్గేదే లేదని నిరూపిస్తూ భీమ్లా నాయక్ రిలీజ్ తేదీని కన్ఫామ్ చేశాడు.అకస్మికం ఆశ్చర్యం అనిపించేలా భీమ్లా నాయక్ నిర్మాతలు ఈ నెల 25న భీమ్లా నాయక్ థియేటర్లలోకి వస్తున్నాడని ప్రకటించారు. కొత్త పోస్టర్ పై విడుదల తేదీని ఆవిష్కరించారు. పోస్టర్ లో పవన్ కళ్యాణ్ డాషింగ్ లుక్ లో ఉన్నాడు. ఆంధ్రప్రదేశ్ అంతటా సినిమా హాళ్లలో 50 శాతం సీటింగ్ నియమం దృష్ట్యా భీమ్లా నాయక్ ఏప్రిల్ 1కి వాయిదా వేయవచ్చని చాలా మంది అంచనా వేశారు.అయితే ఫిబ్రవరి 25న సినిమా థియేటర్లలోకి వస్తుందని అనౌన్స్ చేయడంతో అంతా షాకయ్యారు. నిజానికి మేకర్స్ డేరింగ్ డెసిషన్ తీసుకున్నారు. “25 - 02 - 2022!! పవర్ స్టార్మ్ తెరపైకి రావడానికి తేదీ సెట్ చేసాం“ అంటూ ప్రకటించి బిగ్ ఝలక్ ఇచ్చారు. భీమ్లా నాయక్ మేకర్స్ నుండి తాజా సోషల్ మీడియా పోస్ట్ వేడెక్కించింది.మారిన పరిణామంతో ఇప్పుడు భీమ్లా నాయక్ మరో 10 రోజుల్లో థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది కాబట్టి మేకర్స్ త్వరలో సుడిగాలి ప్రచారాన్ని ప్రారంభిస్తారని అర్థమవుతోంది. తదుపరి మరింతగా ప్రచారానికి సంబంధించిన వివరాలు తెలుస్తాయి.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... భీమ్లా నాయక్ రిలీజ్ తేదీ ప్రకటనతో.. వరుణ్ తేజ్ -గని... శర్వానంద్ - ఆడవాళ్లు మీకు జోహార్లు .. కిరణ్ అబ్బవరం - సెబాస్టియన్ లకు బిగ్ ఝలక్ తగిలినట్టేనని భావిస్తున్నారు. ఈ సినిమాలన్నీ ఈ నెల 25 న థియేటర్లలోకి రానున్నాయి. ఇంతలోనే అదే డేట్ కి వస్తున్నాను అంటూ భీమ్లా ప్రకటించడం నిజంగా బిగ్ షాక్ అని చెప్పాలి.

# మహేశ్ మూవీలో ముఖ్యమంత్రిగా మలయాళ స్టార్!

మహేశ్ బాబు ప్రస్తుతం 'సర్కారువారి పాట' సినిమా చేస్తున్నాడు. పరశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఇప్పటికే చాలావరకూ చిత్రీకరణను జరుపుకుంది. కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను మే 12వ తేదీన విడుదల చేయనున్నారు.ఆ తరువాత సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేశ్ బాబు చేయనున్నాడు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. వచ్చేనెల నుంచి రెగ్యులర్ షూటింగుకు వెళ్లే అవకాశాలు ఉ



న్నాయని అంటున్నారు.మహేశ్ బాబుతో త్రివిక్రమ్ సినిమా భారీస్థాయిలో ఉండనుందని అంటున్నారు. ఈ సినిమా కోసం పెద్ద పెద్ద స్టార్లను రంగంలోకి దింపుతున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమాలో కీలకంగా కనిపించే పవర్ఫుల్ పాత్రగా ముఖ్యమంత్రి పాత్ర ఉంటుందట.ఈ పాత్రను మోహన్ లాల్ చేస్తే బాగుంటుందని త్రివిక్రమ్ అభిప్రాయపడినట్టుగా చెబుతున్నారు. ఆయనైతే నిండుగా .. గంభీరంగా ఉంటాడు గనుక ఆ పాత్ర నెక్స్ట్ లెవెల్ కి వెళుతుందని భావించాడని అంటున్నారు. మోహన్ లాల్ ను సంప్రదించడం .. ఆయన అంగీకరించడం జరిగిపోయిందని చెబుతున్నారు.విభిన్నమైన పాత్రలకు కేరాఫ్ అడ్రెస్ గా మోహన్ లాల్ కనిపిస్తారు. ఒక వైపున మలయాళ ఇండస్ట్రీలో చక్రం తిప్పుతూనే మరో వైపున ఆయన ఇతర భాషా చిత్రాల్లో చేయడానికి కూడా ఉత్సాహాన్ని చూపుతుంటారు.ఆ మధ్య 'జనతా గ్యారేజ్' లో ఆయన చేసిన పవర్ఫుల్ రోల్ ఇక్కడి ప్రేక్షకులకు బాగానే కనెక్ట్ అయింది. మళ్లీ ఇప్పుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందనున్న సినిమాలో ఆయన కనిపించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగానే పనులు జరుగుతున్నాయి.ఈ సినిమాలో మహేశ్ కథానాయికగా పూజ హెగ్డేను తీసుకున్నారు. ఆమె చెల్లెలి పాత్ర కోసం శ్రీలీలను అనుకున్నారు. అయితే తన పాత్ర నిడివి తక్కువగా ఉందనే అసంతృప్తిని శ్రీలీల వ్యక్తం చేసిందట. దాంతో ఆమెకి గల గ్లామర్ ను .. క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఆమె పాత్ర నిడివిని త్రివిక్రమ్ పెంచాడని అంటున్నారు. అంతేకాదు మహేశ్ బాబుతో ఆమెకి ఒక పాట ఉండేలా త్రివిక్రమ్ సెట్ చేశాడని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీలీల దశ తిరిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి కృతి శెట్టి కంటే ముందుగానే శ్రీలీల పెద్ద హీరోల పక్కన ఛాన్సులు కొట్టేస్తోంది.

# ఇషాన్ కిషన్‌కు క్లాస్ పీకిన రోహిత్ శర్మ.. విషయమేంటి



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మ్యాచ్ అనంతరం యువ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్‌కు స్పెషల్ క్లాస్ తీసుకున్నాడు. బ్యాటింగ్‌లో కాస్త ఇబ్బంది పడినట్లుగా కనిపించిన ఇషాన్ 42 బంతుల్లో 35 పరుగులు చేశాడు. మంచి ఇన్నింగ్స్ అయినప్పటికి టి20 స్పెషలిస్ట్ అని చెప్పుకున్న ఇషాన్ నుంచి ఈ ప్రదర్శన రావడం కాస్త ఆశ్చర్యం కలిగించింది. ముఖ్యంగా స్పిన్ ఆడడంలో ఇషాన్ బాగా ఇబ్బంది పడ్డాడు. అందుకే రోహిత్ ఇషాన్‌కు బ్యాటింగ్ టెక్నిక్ గురించి క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. రోహిత్ క్లాస్ తీసుకోవడంపై మరొక కారణం కూడా ఉంది. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ మెగావేలంలో ఇషాన్ కిషన్‌ను ముంబై ఇండియన్స్ రూ. 15.25 కోట్లుకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇషాన్ కిషన్ ముంబై ఇండియన్స్ ఓపెనర్‌గా రాబోతున్నాడు. అదే ముంబై ఇండియన్స్‌కు రోహిత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఓపెనింగ్ కాకపోతే మిడిలార్డర్‌లో ఎలా ఆడాలనేదానిపై రోహిత్.. ఇషాన్‌కు బ్యాటింగ్ టెక్నిక్ వివరించాడు.ఇక ఇషాన్‌కు క్లాస్ తీసుకోవడంపై రోహిత్ పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ కార్యక్రమంలో పేర్కొన్నాడు. “ఇషాన్ కిషన్ బ్యాటింగ్ బాగానే ఉన్నప్పటికి స్పిన్ బౌలింగ్ ఆడడంలో ఇబ్బంది పడ్డాడు. టీమిండియా జట్టులో ఓపెనర్.. మిడిలార్డర్‌లో ఎక్కడ వచ్చినా సరే ఎలా ఆడాలో అతనికి వివరించా. ఇండియన్ జెర్సీ వేసుకొని ఆడుతున్నామంటేనే సహజంగా ఒత్తిడి నెలకొంటుంది. ఇషాన్‌కు ఆ ఒత్తిడి మరింత ఎక్కువైంది. అందుకే అతడికి క్లాస్ తీసుకున్నా. ముందు నీలో ఒత్తిడి తొలగించి స్ట్రైక్ రొటేట్ చేయడంపై ఎక్కువ దృష్టి సారించాలని” పేర్కొన్నట్లు చెప్పుకొచ్చాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టీమిండియా వెస్టిండీస్‌పై తొలి టి20లో 6 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించింది. రోహిత్ శర్మ(40), ఇషాన్ కిషన్(35), సూర్యకుమార్(34 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్(24 నాటౌట్) రాణించారు. అంతకముందు వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఇరుజట్ల మధ్య రెండో టి20 ఫిబ్రవరి 18(శుక్రవారం) జరగనుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190